నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
10 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# అభివృద్ధి, సంక్షేమం నా లక్ష్యం

రానున్న ప్రభుత్వంలో పర్చూరును అగ్రగామిగా నిలుపుతా

రాష్ట్రంలో ఫ్యాన్ ముక్కలు ఖాయం

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా, పార్టీ అఖండ మెజారిటీ కోసం తెలుగుదేశం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. బుధవారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభంజనంతో ఫ్యాన్ ముక్కలుగా విరిగిపోవడం ఖాయమన్నారు. ఐదేళ్లపాటు ప్రజలను మోసగించిన సీఎం జగన్ మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో విసిగి వేసారారని పేర్కొన్నారు. ప్రజలంతా వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో బిజెపి జనసేన తెదేపా కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. భవిష్యత్ తరాలకు మిగతా 3లో

# నన్ను గెలిపించండి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

ఒంగోలు మండలంలో దామచర్ల విస్తృత ఎన్నికల ప్రచారం

రోడ్‌షోకు విశేష స్పందన, గజమాలలతో డిజేకు ఘన స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మండలంలో గురువారం ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఉదయం నుండి రాత్రి వరకు ఒంగోలు మండలంలోని గుండాయిపాలెం, దేవరంపాడు హరిజనవాడ, దేవరంపాడు, బొద్దులూరివారిపాలెం, పోతపాడు, ఉలిచి, కరవాది మరియు వలేటి వారిపాలెం పంచాయతీల నందు రోడ్డు షో నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నియోజకవర్గ బీజేపీ కన్వినర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తామని వివరించారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మిగతా 3లో







12 లో...

మీ ఆస్తులు కాపాడుకోవాలన్నా.. మీకు భద్రత కావాలన్నా చంద్రబాబు సీఎం కావాలి

# మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను, భద్రతను నిత్యం పర్యవేక్షించాలి

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిది

నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమీక్షలో కలెక్టర్ దినేష్‌కుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో వచ్చే మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ఈ దిశగా ఎన్నికల కమిషన్ నిర్దేశం మేరకు తీసుకోవలసిన చర్యలను వివరించడంతో పాటు స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై సమీక్షించడానికి అన్ని నియోజక వర్గాల మిగతా 3లో



3 లో...

సంక్షేమ సారధులకే ఓటెయ్యండి: డాక్టర్ డోలా



6 లో...

మహిళలను మహారాణులుగా మార్చేదే మహాశక్తి పథకం: గొట్టిపాటి ఝాన్సీ

## బ్యాలెట్ యూనిట్ పై హస్తం గుర్తు ఎదురుగా ఉన్న బటన్ నొక్కండి - గంటా అంజిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మే 13న జరగబోయే సాధారణ ఎన్నికల్లో పోలింగ్ బూత్ నందు బ్యాలెట్ బాక్స్ లో బాపట్ల నియోజకవర్గ ప్రజలందరూ రెండు ఓట్లు ఒకటో నెంబర్ పై ఓటు నమోదు చేసి బాపట్ల అసెంబ్లీ అభ్యర్థిగా గంటా అంజిబాబు అను నన్ను ఎంపీ అభ్యర్థిగా జెడి శీలం ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు నివాసములో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ అవినీతి రహిత పాలనే లక్ష్యంగా బాపట్లను తీర్చిదిద్దుతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను తక్కువ సమయంలో ప్రకటించటంతో నేను నియోజకవర్గంలోని అందర్నీ కలవలేకపోయాను.మీ మీడి యా మిత్రుల ద్వారా నేను ప్రజల అందరిని మనస్ఫూర్తిగా కోరుతున్నా. మీ అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా అంజిబాబు అను నాకు ఒకటవ నెంబర్ బటన్ నొక్కి నా విజయానికి తోడ్పడగలరని మీడియా ద్వారా కోరుతున్నాను.అవినీతుపరుడైన ఎమ్మెల్యే కోన రఘుపతి ని సాగనంపుదాం. తెలుగుదేశం, వైసీపీ పార్టీ లు రెండు కుమ్మక్కై కపట రాజకీయాలు చేస్తున్నారు.నిజాయితీగా బాపట్ల నియోజకర్గాన్ని అభివృద్ధి చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే.బాపట్ల ను నెంబర్ 1 స్థానంలో ఉంచాలంటే ఈవీయం బ్యాలెట్ 1 సంఖ్య పై మాత్రమే నొక్కాలని విజ్ఞప్తి చేశారు బాపట్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజి బాబు.

## 480 మద్యం బాటిళ్ళు, నగదు స్వాధీనం



నగరం, మేజర్‌న్యూస్ : అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్, నగదు, స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసికొన్నామని స్థానిక ఎస్ఇబి సిఐ ఆర్‌యువిఎస్ ప్రసాద్ తెలిపారు. గురువారం తెల్లవారు ఝామున జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, ఎస్ఇబి అడిషనల్ సూపరింటెండెంట్ విఠలేశ్వరరావుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఇబి టీం చెరుకు పల్లి మండల పరిధిలో వాహనాల తనిఖీ చేస్తుండగా మారుతీ సుజికీ స్విఫ్ట్ డిజైర్ ఎపి 26టివి2296లో చెరుకు పల్లి మండలం, నడింపల్లి గ్రామానికి చెందిన మేడిశెట్టి సూరిదేవగౌడ్, మేడిశెట్టి శ్రీలక్ష్మీగోపీచంద్‌లు అక్రమంగా తరలిస్తున్న 480 మద్యం బాటిళ్ళు, రూ.28 వేలు నగదు, రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసికొన్నా మన్నారు. వీరిరువురిపై కేసు నమోదుచేసి రేపల్లె కోర్టులో హాజరు పర్చినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఇబి ఎస్ఐ ఎ. శేషమ్మ, హెచ్‌సి సిహెచ్ రాజు, సిబ్బ ంది కె. గోపికృష్ణ, కె. శివకృష్ణ, వై. శివప్రసాద్, టి. సుందర య్య లు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయం ప్రారంభం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకట పాలెం గ్రామంలో సగర సంఘం ఆధ్వర్యంలో రెడ్డి బ్రహ్మయ్య, నక్కా పోతురాజు, తాడిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు రాయపూడి నాగ మల్లేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నక్కల వీర రాఘవయ్య, కంకటపాలెం గ్రామ సర్పంచ్ వందనం, కంకటపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు నార్ని.వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళి నిర్వహించేందుకు మీరు భాగస్వాములు కావాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: మే 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు, ఎన్నికల నియమావళి సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లాలో తీసుకుంటున్న భద్రతా పరమైన చర్యలను గురించి తెలుసుకొని శిక్షణ పొందేందుకు మే 8 న బాపట్ల జిల్లాకు శిక్షణలో వున్న 9 మంది ట్రైని ఐపిఎస్ అధికారులు రావడం జరిగింది. వారిని బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లకు కేటాయించడం జరిగింది. వీరు శిక్షణలో భాగంగా జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా నియోజక వర్గంలోని స్థానిక పోలీసులు, పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం, సెక్టర్ మొబైల్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిర్వహించు విధులు, కంట్రోల్ రూమ్, చెక్ పోస్ట్ లను, పోలింగ్ బూత్, కౌంటింగ్ సెంటర్, ఈవీఎం యంత్రాలు భద్రపరచు స్ట్రాంగ్ రూములను సందర్శించడం, ఎన్నికల అబ్జర్వర్, వ్యయపరిశీలకులతో సమావేశం కానున్నారు. జిల్లాకు విచ్చేసిన 9 మంది ట్రైని ఐపిఎస్ అధికారులు అభిజీత్ తులషీరా పాటిల్, ప్రభాత్ లక్ష్మం లింబు (ఎన్ పి ఎస్), రిషబ్ హన్స్, శివం, వికాస్ మీనా, వికాస్ యాదవ్, మంజీత్ కుమార్, మాటేంద్రా కుమార్ మీనా, మయా ంక్ ముద్గిల్ మొదలగు వారు శిక్షణలో భాగంగా ఎన్నికల ప్రక్రియ గురించి తెలుసుకొనేందుకు జిల్లాకు వచ్చి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసి, ప్రత్యేకంగా సమావేశమైనారు. వారికి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాం తమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల నియమావళి అమలవుతున్న తీరును గురించి ఎస్పీ వివరించారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, సాయుధ బలగాల సమీకరణ, మోహరింపు మొదలైనవాటిని గురించి వివరించారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగిం చే అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల కట్టడి చెయ్యడానికి తీసుకున్న చర్యలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి అనుమతులు పొందు విధానం తదితర అంశాల గురించి ఎస్పీ వివరించారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్నే : ఈ వూరి గణేష్





నిజాంపట్నం, మేజర్ న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని రేపల్లె నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈ వూరి గణేష్ అన్నారు. గురువారం మండలంలోని బావాజీ పాలెం పంచాయితీ తోటకూర వారి పాలెం, అదవల, మరియు దిండి గ్రామపంచాయతీలో ఏమి నేని వారి పాలెం, నర్రా వారి పాలెం, తదితర గ్రామాలలో పంచాయితీ సర్పంచులు నజీర్ అహ్మద్, ఏమి నేని రాంబాబు, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచా రాన్ని గణేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కి మహి ళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి పార్టీ శ్రేణులు ఊరేగిం పుగా గ్రామంలోనికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి మనిషి జగనన్న కాదని చేయగలిగినవి చెబుతారన్నారు. చెప్పారంటే చేస్తాడని మాట తప్పేమనిషి జగన్మోహన్ రెడ్డి కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందు పరచారన్నారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మం లో ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు సోదరుడు వైసీపీ నాయకుడు మోపిదేవి హరినాథ్ బాబు యార్లగడ్డ మదన్ ,సర్పంచులు నజీర్ అహ్మద్, ఏమి నేని రాంబాబు, డాక్టర్ సృజన్, మండల వైస్ ఎంపీపీ తోటకూర సుబ్బారావు, నాయ కులు, కార్యకర్తలు ,అభిమానులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కులాల కుమ్ములాటలో బీజేపీ, టీడీపీ, వైసీపీ, జనసేన



రేపల్లె, మేజర్‌న్యూస్: బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన. నాయకులు కులాల కుమ్ములాటలో దేశం, రాష్ట్రం చిన్న బిన్నమవుతుందని రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ కులమతాల కు అతీతంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలను పొందుతుం దన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను బిజెపి ప్రభుత్వం అనగదొక్కుతోందని, రిజర్వేషన్ కు అర్హులైన వారందరూ బిజెపి పాలనతో విసుకు చెందారని ఆయన విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, వైసిపి అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మలయ్యారని ఆయన విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు భారత ప్రధాని మోడీని ఈ దేశము నుండి తరిమికొట్టాలని వేదికలపై ప్రజలను రెచ్చగొట్టారని ఇప్పుడు మోడీ పాదాల వద్ద సాష్టాంగ నమస్కారం చేసి వారికి తొత్తులయ్యారన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో జనసేన పార్టీ తరపున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో తన అన్న చిరంజీవి తన తమ్ముడను ఆశీర్వదించి పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తే. జనసేన నాయకులు చిరంజీవి పార్టీలో చేరారని, పవన్ కళ్యాణ్ కి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని అనడం సిగ్గుచేటు అన్నారు. చిరంజీవి కష్టపడి పైకి వచ్చిన ఆయన విలువలను దిగదార్చుతున్నారని శ్రీనివాస రావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వంగవీటి మోహన్ రంగ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని రంగాను హత్య చేసిన పార్టీకి పవన్ కళ్యాణ్ వత్తాసు పగలడం కాపులను అవమానించడమేనన్నారు రంగా బొమ్మను తెలుగుదేశం జనసేన వైసిపి ప్రభుత్వాలు బ్యానర్ల పైన వేయించడం వారి అవివేకానికి నిదర్శనమని రంగా చనిపోయే నాటికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. దేశ రాష్ట్ర భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీలో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఆ విధంగా రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా జేడీ శీలం కు ఓటు వేసి అఖండ మెజార్టీ అందించాలని కోరారు.

# కృష్ణ నది లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం, తిప్పలకట్ట గ్రామం దగ్గర కృష్ణ నది లో గుర్తు తెలియని సుమారు 70 సంవత్సరాల వయస్సు గల మగ మృతదేహం దొరికినందున తిప్పలకట్ట గ్రామ వీఆర్వో రిపోర్ట్ మేరకు కేస్ రిజిస్టర్ చేసినట్లు కొల్లూరు ఎస్సై రవీంద్రారెడ్డి గురువారం తెలియ జేశారు. పై ఫొటోలో గల వ్యక్తి ని ఎవరైనా గుర్తు పట్టిన యెడల కొల్లూరు పోలీస్ స్టేషన్ కి తెలియచే యవలసిందిగా కోరుచున్నాము. ఫోన్ నెంబర్స్:944090 0862, 855585 7256

## ఓటుతోనే భవిత




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఓటు వేయడం ద్వారానే యువత మంచి భవిష్యత్తును పొందవచ్చు.ఓటు మన భవిష్యత్తునే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తుంది. ఓటు ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేస్తుంది. ఓటే మన ఆయుధం. ఓటు మార్పుకు సంకేతం. నాలుగు రోజులలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరు విధిగా ఓటు వేయాలి. ఓటింగ్ శాతం పెరిగితేనే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుంది. అత్యధిక ప్రజల మద్దతు గల ప్రభుత్వాలు ఏర్పడతాయి. గురువారం స్వీప్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ర్యాలీ జరిగింది. ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి చీలు రోడ్డు సెంటర్లో మానవహారం గా ఏర్పడ్డారు. ప్రతి ఒక్కరూ ఓటు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారులు వై పిచ్చిరెడ్డి, గుణశీల, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, కళాశాల ఏడి ఆచార్య ఏడుకొండలు, అధ్యాపకులు డాక్టర్ బ్లెస్సి సాగర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో వారం 223 పోలింగ్ బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్లు కంభం సుధీర్,యడ్లజయశీలరావు లు వివరించారు.ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం నమూనా,ఎంపీ అభ్యర్థి ఈవీఎం నమూనా లను ప్రతి ఇంటికి వద్దా వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో యడ్ల జయశీలరావు,కంభం సుధీర్,సువ్వా బాబురావు,పప్పుల ఏసుబాబు, కామాల శ్రీనివాసరావు,దాకరి భాగ్యరావు,చేబ్రోలు యాకోబు పాల్గొన్నారు.





# రోడ్డుషోలో అడుగడుగునా ఎమ్మెల్యే స్వామికి ఘనస్వాగతం

**గ్రామ గ్రామాన ఘన స్వాగతం - రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి భయం పట్టుకుంది**

**అరాచక పాలనకు ఓటర్లు చరమగీతం పాడానున్నారు**

**సంక్షేమ సారథులకు ఓటేయండి .. తెలుగుదేశం పార్టీని గెలిపించండి**



కొండపి మేజర్‌న్యూస్: మండలం లో గురువారం ఎన్డిఏ కూటమి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చేపట్టిన రోడ్డు షో విజయవంతం అయ్యింది. అడుగడుగునా ఎమ్మెల్యే కి మండలం లో ని తూర్పు గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు కె. ఉప్పలపాడు నుంచి కొండపి వరకు రోడ్డు షో జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లోని మహిళ లు పెద్ద సంఖ్య లో రోడ్డు పై కి వచ్చారు. ఎమ్మెల్యే పై పువ్వులు చల్లుతూ, హారతులు ఇచ్చి, గుమ్మడి కాయలు కొటి దిష్టి తీశారు. ఉప్పలపాడులో మాజీ ఎమ్మెల్యే అచ్యుత్కుమార్ తో కలిసి పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వెన్నూరులో మాజీ ఏఎంసీ చైర్మన్ రామయ్య తో కలిసి ప్రదర్శన లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చోడవరం గ్రామాల్లో ప్రసంగించారు. రానున్న ఎన్నికలో వైసీపీ ఓటమి ఖాయం అన్నారు. అంతేకాక గడిచిన 5 ఏళ్ల అధికార పార్టీ పాలనలో చెప్పు కొ దగ్గ అభివృద్ధి ఎమి జరిగింది అని ప్రశ్నించ్చారు. 2014-19 మధ్య కాలంలో తెదేపా హయాంలో. నియోజకవర్గంలో సుమారు 400 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. రామతీర్థం మంచినీ టి ప్రాజెక్ట్, రింగ్ రోడ్డు డబల్ రోడ్డు గా విస్తరణ పనులు, ఇలా చెప్పుకుంటూ పోతే, గ్రామ గ్రామాన తెదేపా హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు కనిపిస్తాయన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాఫియా అధికార పార్టీ హయాంలో హెచ్చు మిరిపోయాయని చెప్పారు. నిరుద్యోగం తాండవిస్తుందని, రాష్ట్రంలో అభివృద్ధి వైసీపీ పాలనలో శున్యంగా మారిందని విమర్శించారు. నియోజకవర్గం లో 5 ఏళ్ల పాలన లో జరిగిన అభివృద్ధి ఎమి లేదని ఏద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి కీర్తిశేషులు దామాచర్ల ఆంజనేయులు చేసిన సేవలను కొనియాడారు. ఆయన బాటలో నడుస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి ని ఈ నెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలో సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యితే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతుందని చెప్పారు. అభివృద్ధి ప్రధాతను గెలిపించాలని అభ్యర్దించారు. కార్యక్రమంలో ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షులు బీ. యలమంద నాయుడు, ఒంగోలు పార్లమెంట్ యువత కార్యదర్శి దేపూరి మస్తాన్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఖలేషా, నాయకులు రామూర్తినాయుడు, నర్సారెడ్డి, నారాయణస్వామి, వివిధ గ్రామాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

**వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ తెలుగుదేశం పార్టీలోకి**

మండలంలోని కేఉప్పలపాడు గ్రామంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో వైసిపి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దావులూరి జోషి గౌతమ్ తోపాటు, పేరికా నవీన్, పెరిక విజయ్ వారికి చెందిన 10 కుటుంబాల వారు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి పార్టీ కండవాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తొందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ సభలు విజయవంతం అవుతున్నాయని స్వామి అన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్వామి సూచించారు.

# మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** రిటర్నింగ్ అధికారులతో గురువారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా, ఖజాన్ సింగ్, పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్, ఎస్.పి గరుణ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, వ్యయ పరిశీలకులు డూక్ బిస్వాస్, సాతే సందీప్ ప్రదీప్‌రావు, రోహిత్ సింధోరా కూడా ఇందులో పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో కీలక దశకు చేరుకున్నామనీ, వచ్చే మూడు రోజులు విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి సిబ్బందిని తరలించడానికి రవాణా సౌకర్యం, కమ్యూనికేషన్ ప్రణాళిక, భద్రత, వెబ్ కాస్టింగ్, తదితర ఏర్పాట్లపై నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించి ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. సిద్ధం చేసిన పోలింగ్ మెటీరియల్ కిట్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసి నిబంధనల ప్రకారం అందులో అన్నీ సక్రమంగా ఉన్నాయో, లేవో చూసుకోవాలని అన్నారు. ఎఫ్.ఎస్.టి., సి.ఆర్.పి.యఫ్ సిబ్బంది సంయుక్తంగా గస్తీ ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు సమయంలో ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించరాదని స్పష్టం చేశారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా నిఘా పెట్టాలని, సి-విజిల్ ఫిర్యాదులపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పోలింగ్‌కు 48 గంటల ముందు అమలులో ఉండే నిబంధనలపై అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బురకా ధరించి వచ్చే మహిళలను తనిఖీ చేయడానికి, వారిని గుర్తించడానికి ప్రత్యేక మహిళా సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన చెప్పారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగుస్తుంది కాబట్టి 30 నిముషాల ముందునుంచే మైకుల ద్వారా ఈ విషయాన్ని ప్రకటించి, ఆరు గంటలకు కచ్చితంగా గేటు మూసివేయాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ మాట్లాడుతూ భద్రతాపరంగా చేపట్టిన చర్యలను అబ్జర్వర్లకు వివరించారు. కేస్ స్టడీ ఆధారంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. సి.ఆర్.పి.ఎఫ్. బలగాలతో ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించి నిర్భయంగా ఓటు వేసేలా స్థానికుల్లో ధైర్యం కల్పించామన్నారు. అందుబాటులో ఉన్న భద్రతా సిబ్బంది, వారిని విధులకు కేటాయించిన తీరును, అవసరమైనచోట మాజీ సైనికులను, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. కార్యకర్తలను వినియోగించుకోనున్న విధానాన్ని ఆయన వివరించారు. దీనిపై జనరల్ అబ్జర్వర్ చౌరాసియా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. మొబైల్ఫోన్లను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. మరో అబ్జర్వర్ మెహతా మాట్లాడుతూ గత ఎన్నికలలో కమ్యూనికేషన్ లోపం వల్ల రీపోలింగ్ నిర్వహించాల్సి వచ్చినందున ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా కమ్యూనికేషన్ ప్రణాళిక పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు. కాగా ఈ దిశగా తాము చేపట్టిన చర్యలను ఆర్.ఓలు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఏ.ఎస్.పి నాగేశ్వరరావు, సబ్-కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ట్రైనీ ఐ.పి.ఎస్‌లు, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు, డి.ఎస్.పి.లు, సి.ఐ.లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం నా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** బంగారు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరూ చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని అస్త్రంగా మలుచుకోవాలని కోరారు. ప్రజలందరూ ఓటును సైకిల్ గుర్తుపై వేసి భారీ విజయాన్ని చేకూర్చాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులే అన్నారు. ప్రజావేదిక కేవలం చంద్రబాబు నాయుడు కట్టించాడని కక్షతో దాన్ని కూలగొట్టి పరిపాలన మొదలు పెట్టిన జగన్‌రెడ్డి ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారన్నారు. జగన్ రెడ్డి వైసీపీ మేనిఫెస్టోని 99% అమలు చేశామని మాట తప్పి మడమ తిప్పాడన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేరన్నారు.

**ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరికల జోరు...**

ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరికల పరంపర కొనసాగుతుంది. నియోజకవర్గంలో గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు. కొల్లావారిపాలెం: అడ్డగడ్డ గంగాధర్, అడ్డగడ్డ రవి, మందాటి శ్రీనివాసరావు, గంట సాయికృష్ణ, పెద్దివారిపాలెం: అడ్డగడ్డ రామయ్య, నాగులపాలెం: సాదు దానియేలు, సాదు రాజు, చిమ్మిరిబండ: దుడ్డు ప్రవీణ్ కుమార్, షేక్ అల్లాబక్షు, తాళ్లూరి మస్తాన్, దుడ్డు ప్రసన్న బాబు, చిన్నగంజాం మండలం కొత్తపాలెం: బక్క విజయరామకృష్ణ, బక్క జాల రామిరెడ్డి, గాలిరమణారెడ్డి, గునిమిని నాగేంద్ర రెడ్డి, జొన్నతాళి: మట్ట కోయ బాబురావు, మట్ట కోయ నాగరాజు, మట్ట కోయ కళ్యాణ్, మట్ట కోయ కోటేశ్వరరావు, పల్లె పోగు వీరయ్య, ఉయ్యాల అంజయ్య, ఉయ్యాల సుబ్బాయమ్మ, పాలపర్తి గోపి, ఉయ్యాల అంకమ్మరావు, ఉయ్యాల సుజాత, ఉయ్యాల అంజమ్మ ,ఉయ్యాల ముత్యాలమ్మ, ఉయ్యాల కోటేశ్వరరావు, ఉయ్యాల బాబురావు, ఉయ్యాల వెంకటేష్ ,ఉయ్యాల అంకమ్మ, కుంభ నాగరాజు. నాగండ్ల: గుంజి శ్రీనివాసరావు, గుంజి బ్రహ్మయ్య, తన్నీరు చిన్న కామేశ్వరరావు, తన్నీరు ఓంకారం, తన్నీరు పున్నారావు.

**ఉప్పుటూరు:** కాలువ లక్ష్మి ప్రసన్న, కాలువ సుబ్రహ్మణ్యం, దాసు ఇర్మియ, దాసు విజయమ్మ, వెంపరాల అచ్చయ్య, పల్లతోటి ప్రసాద్, పల్లతోటి భాస్కర్, కాలువ బాలాజీ, షేక్ రేహమాన్,షేక్ అలిముద్దిన్, కారంచేడు: పిట్టు నవీన్, జంగిలి దినేష్, కొత్తగొర్ల వెంకటేష్,తాడిపల్లి గోపి, రావులపల్లి శివాజీ, కొత్త గొర్ల శ్రీనివాసరావు, సాతర్ల కళ్యాణ్, ఎలవల్లి రామయ్య, ఓసా బాబి, పాలపర్తి వీరయ్య, మెట్ట కోటేశ్వరరావు,మైల బ్రహ్మయ్య, పిట్టు ఉమామహేశ్వరరావు,గండికోట ఏడుకొండలు, కలవకోలు వెంకటేష్, జువ్వ పోలయ్య, కోణంకి: అమర్తలూరి చిరంజీవి, తాళ్లూరి రామారావు, పఠాన్ మస్తాన్వలి, అమర్తలూరి వీరాంజనేయులు పార్టీలో చేరారు.

# నన్ను గెలిపించండి.. నమ్మకాన్ని నిలబెట్టుకుంటా



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఒంగోలు ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీని వీడి వైసీపీలో చేరిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ చాన్ బాషా కాంగ్రెస్ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## వైసీపీ పార్టీని వీడి టీడీపీలో కి చేరిన మండూరు వాసులు



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చుండూరు మండలం మండూరు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఎస్టి సామా జిక వర్గానికి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో గురువారం మాజీ మంత్రి ఆనందబాబు సమక్షం లో టిడిపిలో చేరడం జరిగింది.టిడిపి ప్రవేశపెట్టిన సూప ర్ శిక్స్ -బాబు షూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ తల్లికి వం దనం ఇలాంటి పథకాలు నచ్చి టిడిపిలో జేరటం జరిగిం ది.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీలకు,ఎస్టీలకు రక్షణ లేకుండా పోయిందని వార న్నారు.మాజీ ఎంపీటీసీ నాళం సుధీర్,పామర్రు ప్రసాద్,పొట్లూరి ఏడుకొండలు, గాలి శ్రీనివాసరావు, పొట్లూరి శ్రీను,అద్దూరి వెంకటేశ్వర్లు, కొమరగిరి సత్యనారాయణ, పొట్లూరి పోలయ్య, తెలుగు దేశం పార్టీ లోచేరారు.చేరిన వారికీ మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు.

## ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో గురువారం 221 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ డొక్కు శ్రీనివాసరావు వివరించారు.ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం నమూ నా,ఎంపీ అభ్యర్థి ఈవీఎం నమూ నాలను ప్రతి ఇంటికి వద్దా వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పసుపులేటి పిచ్చియ్య,మద్దుల గోవిందరాజులు,ఆదిన తాండవ కృష్ణ,మద్దులవెంకట సుబ్బారావు,డొక్కుశివప్రసాద్, సోమేశ్వరరావు,కౌతరపు పార్థ సారథి,గొట్టుముక్కల కృష్ణవంశీ,బషీర్,కే వెంకటేశ్వరరావు, డొక్కు తిరుమలేషు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం వెల్లపాడు గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం వేమూరు మండలం వెల్లబాడు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూరగ సుబ్బారావు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను కార్యకర్తలద్వారా అందించి, ఆకుటుంబ సభ్యులకు వివరించారు. సుబ్బా రావు మాట్లాడుతూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ల నాయకత్వంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాలకు అనేక సంక్షేమ ఫలాలు అందించింద న్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదవర్గాలకు అనేక పథకాలు రూపొందించి,రైతన్నలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, నిజాంపట్నం ఏడుకొండలు,సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ,టి కృష్ణమోహన్,సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ,జి నాగరాజు మండల, గ్రామ నాయకులుపాల్గొన్నారు.

# తెలుగుదేశాన్ని ఆదరించండి : అనగాని సత్యప్రసాద్

- అభివృద్ధి పథంలో రేపల్లె నియోజకవర్గం నంబర్వన్ గా నిలుపుతా
- కూటమి గెలుపుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- మండలంలో ప్రజ్ఞ ం, కాళి పాలెం కోన పాలెం రోడ్ షోకు ప్రజలు బ్రమరదం
- అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన అనగానిసత్యప్రసాద్





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి అభ్య ర్థులను గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎన్డీఏ కూటమి రేపల్లె తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి అనగాని ప్రసాద్ సూచించారు. గురువారం మండలం లోని ప్రజ్ఞం, కళ్లిపాలెం ,కోన పాలెం, గ్రామాలలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిగాని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తామన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి గెలిపించాలని కోరారు. తనను శాసనసభ్యులు గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా రేపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంగా నిలుపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశన వాసు, కళ్లిపాలెం డి.వి.ఆర్, జనసేన , టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ కరణం చెంచా: ఆమంచి



బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ వైసిపి కార్యకర్తగా,చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం అనుచరుడిగా కొనసాగుతూ చీరాల ప్రజలను బై బ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గురువారం ఎన్నికల పరిశీలికులు పరిమిల్ సింగ్ కు చీరాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం లో కరణం వెంకటేష్ ప్రధాన అనుచరుడు బేతపూడి ప్రసాద్ వలన ఏటువంటి చిన్న పొరపాటు జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుగుతాయని జరిగే పరిణామాలకు తమ బాధ్యత ఏమాత్రం ఉండబోదని కాంగ్రెస్ ఆమంచి కృష్ణమోహన్ హెచ్చరించారు.కరణం బలరాం అద్దంకి నియోజకవర్గంలో ఉన్న సమయంలో అద్దంకి సీఐగా వ్యవహరించిన బేతపూడి ప్రసాద్ 2019 ఎన్నికలలో కూడా చీరాలలో సిఐగా చేసి, 2024 ఎన్నికలలో డిఎస్పీగా పదోన్నతి రావడంతో కరణం బలరాం బేతపూడి ప్రసాద్ ను తీసుకొని వచ్చి ప్రశాంతంగా ఉండే పల్లెలలో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారు అన్నారు. కరణం బలరాం ప్రధాన అనుచరుడు జంజనం శ్రీనివాస్ బావమరిది బాల కటారివారిపాలెం కు చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద నుంచి స్థలం కొనుగోలు చేయగా ముందుగా 23 లక్షల నగదు బ్యాంకు ద్వారా వారి ఖాతాలకు జమ చేశారని, స్థలం అమ్మిన వ్యక్తులు బ్యాంకుకు వెళ్లి విడతల వారీగా నగదు తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకోగా సమాచారం ఉన్న కరణం బలరాం ఆయన అనుచరుడైన బేతపూడి ప్రసాద్ ద్వారా కాటన్ సెర్చ్ నిర్వహించి అన్ని ఆధారాలు ఉన్న డబ్బును స్వాధీనం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. బ్యాంకు ద్వారా డ్రా చేసిన నగదు స్లిప్పులతో సహా చూపించినప్పటికీ అక్రమంగా దాచారని నెపంతో పోలీసులు డబ్బులు స్వాధీనం చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.ఇప్పటికే చీరాల డిఎస్పీ బేతపూడి ప్రసాదు పై కేంద్ర ,రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎన్నికల పరిశీలికులు పరిమిల్ సింగ్, పోలీస్ పరిశీలికులు అయ్యప్పన్ కు రాతపూర్వకంగా నేరుగా ఫిర్యాదు చేశానని తక్షణమే స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ పై చర్యలు తీసుకొని నేపథ్యంలో చీరాలలో జరిగే డి.ఎస్.పి ఆకృత్యాలకు ఎందరో పేదలు అక్రమ కేసులకు బలువుతారు అని చెప్పారు.డిఎస్పి ప్రసాద్ వలన ఎటువంటి చిన్న ఇబ్బంది కలిగిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతాయని జరిగే పరిణామాలకు తమకు ఎటువంటి సంబంధం లేదని ప్రజలు తిరగబడి సంబంధిత బలరాం అనుచరుడుని చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగిస్తారని హెచ్చరించారు.

## సూక్ష్మ పరిశీలకుల రెండో దశ శిక్షణ కార్యక్రమం






బాపట్ల, మేజర్‌న్యూస్: పోలింగ్ సమయంలో కోడ్ ఉల్లంఘన పరిస్థితులు ముందుగా గుర్తించి సమాచారం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల రెండవ దశ శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉంటే తక్షణమే ఆర్వోలకు లేదా సాధారణ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని పరిమళ సింగ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు సంబంధిత దస్త్రాలలో నమోదు చేయాలని సూచించారు.పోలింగ్ సమయంలో సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. 12వ తేదీన ఉదయం 9 గంటలకు మీకు కేటాయించిన నియోజకవర్గంలోని రిసెప్షన్ సెంటర్ కు చేరుకోవాలన్నారు. తదుపరి పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ చేసే ప్రక్రియను గమనించాలన్నారు. పి ఓ లు, పోలింగ్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా గుర్తించి మీ దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు, పరిశీలించాల్సిన 18 అంశాలపై అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, నోడల్ ఆఫీసర్ పీవీ రమణ, ఎల్ డి ఎం శివకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ నవ భారతం రూపకల్పన కావాలి

-కోట వెంకటేశ్వర రెడ్డి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికల ఫలితాల అనంతరం గత పదేళ్లుగా సంక్లిష్ట సమస్యాత్మక భారతదేశాన్ని దర్శించగా ఒక ఉన్నత అభ్యుదయ నవభారతం రూపకల్పన కావాలని ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు. ఊరూరా జన విజ్ఞానం ఆధ్వర్యంలో బాపట్ల వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో గత పదేళ్ల కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వ పాలన పై విమర్శనాత్మక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ యావత్ భారత్ ప్రజలు రాజకీయ చైతన్యంతో ప్రజాస్వామ్య పరిరక్షణ తమ ఓటు హక్కు అనే వజ్రాయంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత 2024 ఎన్నికల్లో పంచ ప్రమాదాలైన ధనం ,క్విడ్ ప్రో ,ఎలక్ట్రోల్ బాండ్స్ విధానాలు మతం ఓటు బ్యాంకు రాజకీయాల్లో మతాన్ని ,కుల నిర్మూలనకే దేశం కదలాలని మద్యం నేరస్థ రాజకీయాలు పెరిగిపోయాయని కోట వెంకటేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమసమాజ భావన, ఫెడరలిజం వంటివి రక్షించుకోవాలి ప్రజల నిజమైన సమస్యలు పరిష్కరించబడాలని కోరారు. భారతదేశంలో స్థాయిలో ఎన్నికల దానంపై పునఃసమీక్ష జరగాలి ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో నిమ్మల రత్తయ్య, మిరియాల సుబ్బారావు,రాగాల కార్తీక్,ఆసోది శంకర్, మహమ్మద్ ఖాజా,లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, సెంటర్ స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి గురువారం పరిశీలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలు, బ్యారికెడ్లు, సిసి కెమెరాలు వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పటిష్ట భద్రత కల్పించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

# సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి: నరేంద్రవర్మరాజు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి కూటమి టీడీపీ ,జనసేన ,బీజేపీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం మండలం చింతాయ పాలెం, గణపవరం గ్రామాల్లో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వేగేశన నరేంద్రవర్మరాజు ప్రచారానికి జనం అడుగడుగా బ్రహ్మరథం పడుతున్నారు. ఇంకో నాలుగు రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రచారంలో మరింత జోష్ పెంచారు. ప్రతి గ్రామంలో ఏ ఏ సమస్యలు ఉన్నాయా తనకు అవగాహన ఉన్నదని స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానంటూ ప్రజలకు హామీలిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు వేగేశన. రానున్న సంకీర్ణ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉంటారన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడిగారి వల్లనే రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం సాధ్యపడుతుందన్నారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు అనే తనను ఎమ్మెల్యేగానూ, తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారిని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని తద్వారా ఇద్దరూ బాపట్లలో నియోజకవర్గాన్ని, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. తమ అమూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన,బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారి సతీమణి తెన్నేటి శిరీష , జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు మూడు పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

## ఉయ్యాల వాడ, అంకనంపల్లె ఎన్నికల ప్రచారంలో నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ఉయ్యాల వాడ పంచాయతీలో గల అంకణం పల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న తెలుగు సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయు అనేక అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి బొర్ర కృష్ణారెడ్డి, ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కదిరిని కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావును జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం శీలంవారిపల్లె కదిరి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వైసిపి అభ్యర్థులకు పోలింగ్ కేంద్రాల వారిగా వచ్చేఓట్లు అదేవిధంగా మండలంలో మెజారిటీ గురించి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ గ్రామాలలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపీపై ప్రజలు నమ్మకం కలిగి అన్నివర్గాల ప్రజలు వైసీపీకి మద్ధతుగా ఉన్నారని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అదేవిధంగా వైసీపీ గెలుపు ఆవశ్యకతను వివరించాలని పోలింగ్ ఏజంట్ల నియామకంలో ఓటింగ్ ప్రక్రియలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, కెవి ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసిపి ఎన్నికల ఇంచార్జి పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ఇరగని చలపతి రావు, కుక్కల తిరపతయ్య, గోను చంద్రశేఖరరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, జి.రంగారెడ్డి, మునగల నారాయణరెడ్డి, రమణారెడ్డి, యన్.నారాయణ, పులి శేఖర్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు సమన్యాయం వైఎస్ఆర్సిపి తోనే సాధ్యం: తెన్నేటి కిషోర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం వైయస్సార్సీపి బాపట్ల పార్లమెంట్ కార్యాలయం నందు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి తెన్నేటి కిషోర్ నిర్వహి ంచిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఎంపీ అభ్యర్థిని తెలంగాణ నుంచి తీసుకువచ్చి పోటీ కోసం నిలిపిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని మోసపూరిత మాట లను నమ్మి మోసపోవద్దని తెలుగుదేశం పార్టీ పాలన లో దళితులు అభివృద్ధి చెందలేదని, దళితుల అభ్యున్నతకు పాటుబడి సంక్షేమ పథకాలను అమలు చేసి మా స్థితిగతులను మార్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి కె మద్దతు తెలిపామని, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైయస్సార్సీపి ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని దళితు లకు సమన్యాయం వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చి న ప్రాధాన్యత మరి ఎవరు ఇవ్వలేదన్నారు, డాక్టర్ బి.ఆ ర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే కలలు కన్నా షెడ్యూల్ కులాల ప్రజలు గాని దళిత ప్రజలు కానీ మాస్టర్ కీ గా ఉం డి రాజకీయ ప్రాధాన్యత సాధించాలన్న ధ్యేయంతో జగ న్మోహన్ రెడ్డి అడుగులేస్తున్నారని వారికే మా మద్దతు అని తెలిపారు. బాపట్ల వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి నందిగం సు రేష్ ను ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతిని గెలిపించాలని కోరారు.

## అక్రమ మద్యం సీజ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: (సెబీ) అడిషనల్ సూపర్డెంట్ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు సెబీ సీఐ, వారి సిబ్బందితో కలిసి జనరల్ ఎలక్షన్ 2024 నిమిత్తం మండలంలోని అంబపరం గ్రామంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది సదరు వ్యక్తి వద్ద 80 మద్యం సీసాలు 180 ఎంఎల్ పరిమాణం కలిగినవి సీజ్ చేయడం జరిగింది. అంబవరం గ్రామ వాసి బత్తిని శేషా రావుగా గుర్తించారు. ఈ దాడుల్లో పాల్గొన్న అధికారులు గిద్దలూరు సెబీ సీఐ కొండారెడ్డి, సెబీ యస్ఐ టి.ఫణి కుమార్, వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దోపిడీ ప్రభుత్వాన్ని సాగనంపండి: రాఘవరెడ్డి, జయసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్ప టి నుంచి అక్రమాలు కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతు న్న దోపిడి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టిడిపి కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కుమారుడు ముక్కు జయసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని వర్గాల ప్రజలకు తీరని మోసం చేశారన్నారు. రైతన్నలు నిరుద్యోగులు కార్మికులు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుచేయని జగన్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. 13న జరగబోయే ఎన్నికలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అందుకు టిడివి, జనసేన, బిజెపి నాయకులకు సనాతన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), షేక్ గౌస్ బాషా, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బద్దిపూడి మార్కు, మల్లెబోయిన గురు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన నాయకులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మం డలం చావలి గ్రామం నుండి వైసీపీ పార్టీ ని వీడి తెలు గుదేశం పార్టీ లోకి చేరిన బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరారు.దాసరి. శివ గోపి,యేమినేని సంపత్ కుమార్, మన్నెం శ్రీరాములు, మన్నెం వీర నాగేశ్వరావు, చిరంజీవి గోపి,కేసాని నాగ బాలాజీ, నారగాని మణిదీప్,మన్నెం లక్ష్మణ్ కుమార్, మన్నెం భరత్ కుమార్,మన్నెం నాని, యేమినేని అనిల్ కుమార్, నార గాని దుర్గ,కేసాని అజయ్, మన్నెం వరుణ్ తేజ్,ఉప్పాల.దినేష్ లను తెలుగుదేశం పార్టీ లోకి చేర్చుకుని వారికీ మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దండే వెంకట సుబ్బారావు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొద్ది రోజుల్లో ప్రజలకు మంచి రోజులు



పామూరు, మేజర్‌న్యూస్: కొద్ది రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై పూర్తిగా విసుగు చెందిన ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్ ను ఇంటికి పంపేందుకు ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నారన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.

## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.) Name and Address of candidate: **SHAIK MASTAN VALI S/o MIRASAHEB**, Door No.6-242, ERUVURU ROAD, PAMURU VILLAGE & MANDAL , PRAKASAM DISTRICT, ANDHRA PRADESH. Name of Political Party: **INDIPENDENT,** Name of Election : **GENERAL ASSEMBLY ELECTION-2024 for A.P.STATE** *Name of Constituency : **113 - KANIGIRI ASSEMBLY CONSTITUENCY I, SHAIK MASTAN VALI,** a candidate for the above mentioned election, declare for public information the following details my criminal antecedents.

| Pending Criminal Cases | | | | Details About Cases On Convicting for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| S.No | Name of Court | Case no.and Status of Case | Section(S) of Acts Concerned and brief description of offence(S) | Name of Court & Date(S) order(S) | Description of offence (s) & Punishment imposed |
| 1 | Kanigiri | Cr.No.219/2021 Pamur P.S | 188,143,341,285 IPC | Un Lawful Assembld in a Pulblic Place | NO |
| 2 | Kanigiri | Cr.No.53/2022 Pamur PS | 341,324,323, R/W 34 IPC | Wrong ful Restrain out | No |
| 3 | Kanigiri | Cr.No.199/2022 Pamur P.S Rowdy sheet | 447,427,506 R/W 34 IPC | Threatened To the complaint | No |

**Sd/- SHAIK MASTAN VALI**
**113-KANIGIRI ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH**

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## - ఇంటూరి సౌజన్య

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహిళలందరూ ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి చెందాలన్నదే తెలుగు దేశం పార్టీ ఉద్దేశమని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య తెలిపారు. ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీకృష్ణుని మందిరం, శ్రీ కుదుళ్ళమ్మ తల్లి, శ్రీనాగర్పమ్మ తల్లి, శ్రీరాముల వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అలాగే చర్చిలో ఫాస్టర్, గ్రామస్తులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆమెను ఆశీర్వదించారు. తెలుగు దేశం పార్టీ అన్ని వర్గాలకు ఆదరిస్తుందని త్రాగు నీరు, సాగునీరు, విద్యుత్తు, రోడ్లు, పెన్షన్లు అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ప్రతి ఒక్కరు ఒక్కసారి ఆలోచించి సైకిల్ పై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం వస్తుందని, ఏ ఇబ్బంది వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటామని, ప్రతి ఒక్కరూ ఆలోచించి కందుకూరు నియోజక వర్గం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు, నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ఓటర్లకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లిఖార్జున్, శాతల భాస్కర్, ఎందేటి శ్రీను, మిరియం భాస్కర్, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.



# వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

పంగులూరు, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో పలువురు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు. కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు పత్తిపాటి దైవసాలు గర్నెపూడి అంజయ్య,బొప్పుడి రమేష్ వైసీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి గొట్టిపాటి రవికుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రం శ్రీనివాసరెడ్డి ,పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారంతా గొట్టిపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు.





**అద్దంకి, ముప్పవరంలోని మండల పార్టీ కార్యాలయంలో ...**

అద్దంకి మండలం కుంకుబాడు గ్రామానికి చెందిన అనపర్తి మార్క్,అనపర్తి దావీదు,అనపర్తి లూథర్,నూనె సైమన్ తదితరులు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# వైకాపాకు ఓటమి ఖాయం : ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం ఓటమి అంచున ఉందని ఈనెల 13న జరిగే ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం పడిపోవడం ఖాయమని కొండెపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరు పంచాయతీ పరిధిలోని బాపూజీ కాలనీ, రావివారిపాలెం శివారు గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైకాపా ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, వారిని ఇంకా అన్ని రకాలఇబ్బందులకు గురిచేసారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో సమాజంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. వైకాపా నాయకులు తమ ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని లూటీచేశారని తెలిపారు. రానున్న ప్రభుత్వంలోతమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామనితెలిపారు. కొండెపికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నామంత్రి సురేష్ ఎర్రగొండపాలెంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. అతను వలస పక్షి అనిఇక్కడ కూడా ఏమి చేయడని, అతను ఓడిపోవడం తథ్యం అనితెలిపారు.ఈనెల 13న జరుగున ఎన్నికలలోకొండేపి ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థిగా తనను, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే స్వామితెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కె విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మహిళలను మహారాణులుగా మార్చేదే మహాశక్తి పథకం

## - టిడిపి ద్వారానే అన్ని వర్గాలకు మేలు - గొట్టిపాటి ఝాన్సీ







పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా మహిళలంతా అభివృద్ధి చెందుతారని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. గురువారం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ మండల కేంద్రమైన పంగులూరు గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో చేయడానికి పనిలేదు, సరైన సంపాదన లేదని,ధరలు చూస్తే కరెంటు బిల్లు నుంచి కూరగాయల వరకూ అన్నింటా రేట్లు ఆకాశానికి పెరిగి సామాన్య ప్రజల బతుకు భారంగా మారిందని అన్నారు. మినీ మేనిఫెస్టో ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం,ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18- నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15 వేలు,యువతకు రూ.3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాల భర్తీ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు,పూర్ టు రిచ్ తో పేదల్ని ధనికులుగా చేసేందుకే మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరగాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఝాన్సీ అన్నారు, రాష్ట్రంలో రాక్షస పాలన అంతమై రాముడి పాలన రానున్నదని, దానికి ప్రజలందరూ రాబోవు ఎన్నికల్లో ఓటు అనే బాణం ద్వారా సైకిల్ గుర్తుకు ఓటు వేసి రామరాజ్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ , మాజీ గ్రామ సర్పంచ్ బాచిన నీరజ శ్రీనివాసరావు , మాజీ వైస్ ఎంపీపీ రావూరి సుభాషిని, పార్టీ నాయకులు బాచిన శ్రీనివాసరావు, బాచిన చౌదరి బాబు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), రామాంజనేయులు, తాళ్లూరి రామాంజనేయులు, గ్రామ అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, కుర్ర వెంకట్రావు,మేడ సుబ్బారావు, చిలుకూరి కోటయ్య, స్థానిక మహిళలు, తెలుగు యువత, టిడిపి, జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టిగా కృషి చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

## - పోతుల రామారావు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్, కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న జరుగు ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి అక్కడ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని, ఇక్కడ సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించటానికి ఏకతాటిపై నిలిచి కష్టపడి పని చేయాలని కోరారు. తదుపరి ఎన్నికల్లో అనుసరించవలసిన విధి, విధానాలు, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచ్‌లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, అన్నమనేని సుబ్బారావు, మండవ వెంకటస్వామి, సీతారాంపురం సర్పంచ్ మండవ శివానందరావు, దాసరి రమేష్, పాటిబండ్ల అజయ్ బాబు, చింతల శ్రీనివాసరావు, సుద్దపల్లి అనిల్, కావూరి విజయ రాజు, నల్లూరి రామచంద్రయ్య, కొప్పోలు అంకమ్మరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# తమ్మలూరు 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గొట్టిపాటి కుటుంబంపై మంచి నమ్మకం ఉందని, ప్రజలు నమ్మకంను వమ్ము చేయకుండా ఉంటామని దర్శి



ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్దిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామానికి చెందిన పూనూరి అంజిరెడ్డి, చిట్టిబోయిన నాగేశ్వరావు, మరో పది కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి వలసలు వెల్లువ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో వైకాపాను వీడి టిడిపిలోకి వలసలు పరంపర కొనసాగుతుంది. దీనితో టిడిపి క్యాడర్‌లో రోజు రోజుకు



జోష్ పెరుగుతుంది. దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసంలో డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో దర్శి టౌన్ సందువారిపాలెంనకు చెందిన వైసిపి నాయకుడు సందు కోటి వైసిపి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సందువారిపాలెం టిడిపి నాయకులు ఎస్.వి. రామయ్య, కర్ణ శ్రీను, దారం సుబ్బారావు పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వంలో మత్స్యకారుల అభివృద్ధి శూన్యం : అనగాని





ంనిజాంపట్నం, మేజర్‌న్యూస్: మత్స్యకార గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని ఎన్డీఏ కూటమి రేపల్లె తెలుగుదేశం అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నిజాంపట్నం లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి రోడ్ షో నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత మోగదారమ్మ తల్లి ఆలయంలో పూజ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం ఎనిమిది వందల కోట్లు రూపాయలు ఖర్చు చేసిందని మత్స్యకరులకు గుర్తు చేశారు. 50 సంవత్సరాలకే మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. మత్స్యకారుల పిల్లల కోసం రెసిడెన్స్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా వలలు, బోట్లు, డీజల్, ఐస్ బాక్సులతో పాటు మత్స్యకారులు వేటకు వెళ్ళినదుకు టీవీఎస్ ద్విచక్ర వాహనాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందించింది అన్నారు. మత్స్యకారులకు అవసరమైన పనిముట్లు కూడా ఆదరణ పథకం ద్వారా అందించింది అన్నారు. మత్స్యకార గ్రామాలలో తుఫాన్ ప్రభావం నుండి తట్టుకునే విధంగా తుఫాన్ షెల్టర్ నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. వేట నిషేధ సమయంలో అప్పట్లో 4వేల రూపాయలు మత్స్యకార భృతి అందించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలో ఆక్వా ఎగుమతులలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

రాష్ట్రంలో 20లక్షలు పైగా మత్స్యకారా కుటుంబాలు ఉంటే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కేవలం లక్ష మందికి మాత్రమే మత్స్యకార భరోసా అందించి వారిని ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుటుంబంలో నలుగురు వేటకు వెళుతుంటే ఒక్కరికి మాత్రమే భరోసా కల్పించి గంగపుత్రుల పొట్టలు కొట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందని ఆయన ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీన జరగబోవు ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ కచ్చితంగా అధికరంలోకివస్తుందని మత్స్యకార గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే కాకుండా మత్స్యకార భరోసా బృత్తిని 20000కు పెంచి పథకాలను పూర్తిస్థాయిలో అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అంతేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల భూములను లాక్కునుటకై ల్యాండ్ టైటిలింగ్యా యాక్ట్‌ను తీసుకువచ్చారని ఆచట్టం వల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ కష్టాల్లో పడతారని ఆయన తెలియజేశారు. ఎదుర్కొనేందుకు మీరంతా సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ని ఎమ్మెల్యేగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, నిజాంపట్నం మండల సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, కేశన వాసు, మరకా ముసలయ్య, కేశన రామకృష్ణ, నాయుడు గోపి, కొలసాని రాము, నాయుడు నరసింహమూర్తి, జనసేన నాయకులు మైలా వెంకటేశ్వరరావు, మట్టి భాస్కరరావు, మైలా నరేష్, చిన్న బాబు, పీతా సాయిబాబు, కేసన ఎల్లారయ్యా, ఎల్లయ్య, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మోడి, జగన్‌కు ఓటు రూపంలో బుద్ధి చెప్పండి

### కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

### స్వగ్రామం యరజర్లలో ఈదా సుధాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటు రూపంలో మోడీ, చంద్రబాబు, జగన్‌కు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఒంగోలు మండల పరిధిలోని స్వగ్రామమైన యరజర్లలో ఈదా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈదా మాట్లాడుతూ మోడి పాలన దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వానికి మనం మళ్లీ ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలని కోరారు. వైసిపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి ఒకసారి సంక్రాంతికి జాబ్ క్యాలండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. ఢిల్లీలో మోడీ ఎలాంటి చేతకాని ప్రభుత్వం నడిపిస్తున్నాడో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జగన్ మోహన్ రెడ్డి కూడా అలాంటి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. రైతు ఋణమాఫి చేసింది, పింఛన్లు మంజూరు చేసింది. రైతు బందు ఇస్తుంది. ఎలాంటి పథకాలు ప్రజలకు అందించింది. అలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకోండి. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఉద్దండి మల్లికార్జున రావు, అలాగే వుంగరాలు శ్రీనివాస్, తెలగలపూడి బుజ్జి, దేవి రెడ్డి ఆది నారాయణ రెడ్డి, సుదర్శి రవి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న ఓటు వేయాలి

### కలెక్టరేట్ ప్రాంగణంలో వాహనాలను 'సంకల్పం' స్టిక్కర్లను అంటించిన డిఆర్వో శ్రీలత




ఒంగోలు, మేజర్‌న్యూస్: అర్హులందరూ ఈనెల 13న జరిగే పోలింగులో ఓటు వేసేలా 'సంకల్పం' పూనాలని జిల్లా రెవిన్యూ అధికారి ఆర్. శ్రీలత పిలుపు నిచ్చారు. ఈదిశగా జిల్లా స్వీప్ బృందం ఆధ్వర్యంలో రూపొందించిన 'సంకల్పం' స్టిక్కర్లను కలెక్టరేట్లోని ఉద్యోగుల, అన్ని ప్రభుత్వ వాహనాలకు అతికించే కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అర్హులందరూ ఓటు వేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదని, ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగిం చుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారులు బి.రవి, జ్యోతి, పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ, ఓటర్లను అడ్డుకునే వారిపై కేసులు పెట్టండి

### చిదంబరం ఎంపీ తిరుమ వలవన్

### దళిత నేత నీలం రూపొందించిన ఓటరు చైతన్య కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీలను ఓటు వేయకుండా అడ్డుకుంటే, అవాంతరాలు కల్పిస్తే, ఫలానా అభ్యర్థికి ఓటు వేయాలని, తమకు చూపించి ఓటేయాలని బెదిరించే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని విముక్తి చిరుతల పక్షి (విసికె) జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ తిరుమ వలవన్ అన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు రూపొందించిన ఎస్సీ ఎస్టీ ఓటర్ల చైతన్య ప్రచారోద్యమ కరపత్రాలను శుక్రవారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో తిరుమ వలవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఈరోజుకూ ఎస్సీ ఎస్టీ ఓటర్లను అడ్డుకుంటున్నారని, ఎంపీ తిరుమ వలవన్ దృష్టికి తీసుకువెళ్లారు. 2024 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా మొత్తంలో 2183 పోలింగ్ స్టేషన్లకు గాను, 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా జిల్లా ఎన్నికల అధికారి గుర్తించారని, వీటిల్లో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఒక్క పోలింగ్ స్టేషన్ కూడా లేదన్నారు. అనూహ్యంగా ఎన్నికల కమిషన్ ఒక్క ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలోనే అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరిగే ఓటింగ్ను నూరు శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని ఆదేశించిందన్నారు. ఎస్సీ ఎస్టీ ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకున్న వారికి సెక్షన్ 3(1)(ఎల్ ) ప్రకారం, ఫలానా వ్యక్తికి లేదా ఫలానా పార్టీకి ఓటు వేయాలని బెదిరించిన వారికి సెక్షన్ 3(1)(ఓ) ప్రకారం, ఓటు తమకు చూపించి వేయాలని బెదిరించే వారికి, ఓటు వేయకుండా అవాంతరాలు కల్పించిన వారికి, ఎన్నికల అనంతరం సాంఘిక ఆర్థిక బహిష్కరణలు పాల్పడే వారికి సెక్షన్ 3(1)(ఎన్) ప్రకారం ప్రభుత్వం కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సవరణ 2015 ప్రకారం ఇతర కులాల వ్యక్తుల వలన ఓటు వినియోగించుకోలేక, పోలీసు కేసులు పెట్టిన బాధితులకు, ప్రభుత్వం ఒక్కొక్కరికి 85 వేల రూపాయల నష్టపరిహారం ఇస్తుందన్నారు. బాధితులు సమీప పోలీస్ స్టేషన్లలో గాని, జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని ఎంపీ తిరుమ వలవన్ సూచించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ జాతీయ నాయకులు బాల సింగం, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్, విసికె పార్టీ అభ్యర్థులు చైతన్య ప్రసాద్, అంబటి కొండలరావు, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వేలూరి శ్రీనివాసులు, కాకుమాను రవి, బడుగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలేట్ బాక్సులు విజయవాడకు తరలింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలులో గురువారం పొరుగు జిల్లాల ఉద్యోగులు 6 తేదీనుండి 8తేదివరకు ఒంగోలులోని కేంద్రియ విద్యాలయం లో ఓట్లు వెయ్యటం జరిగింది. వాటిని గురువారం ఒంగోలులోని స్పందన కార్యాలయంలో పోస్టల్ ఎలక్షన్ అధికారి యు విశ్వేశ్వరావు ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలన జరిగింది. పోస్టల్ బ్యాలేట్ ఓట్ల బాక్సులు ఓపెన్ చేసి వాటిని జిల్లాల వారిగా గ్రేడింగ్ చేసి విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయనికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాలు తీసుకుని పోలీస్ ఎస్కార్ట్‌తో పంపించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హిమబిందు ప్లానింగ్ ఆఫీసర్, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్ జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఎలక్షన్ రీప్రజెంటీటివ్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ రసూల్, టీడీపీ స్వరూప్, ఎన్నికల అధికారులు, పాల్గొన్నారు.



## ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి: లోకనాథ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్నారు జై భారత్ జాతీయ కార్యదర్శి లోకనాథ్. బాపట్ల పట్టణం ప్రభుత్వ కార్యాలయాల సముదాయ దగ్గర ఏర్పాటు చేసిన జస్ట్ ఓట్ క్యాంపెయిన్ లో భాగంగా సిగ్గులేదా, శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భారత్ సంస్థ గత 15 సంవత్సరాలుగా సామాజిక భాద్యతతో దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.అవినీతి రహిత పాలన కావాలంటే ముందుగా ప్రజల్లో మార్పు రావాలని రాబోయే ఎన్నికల్లో ధన ప్రవహాన్ని అడ్డుకొని నిజమైన ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు అందరం కలిసి కట్టుగా పని చేయాలని మన సమాజాన్ని బడాబాబుల,దోపిడీ దారుల,పెత్తందారుల చేతుల నుంచి కాపాడుకోవల్సిన భాద్యత మనదే అని అన్నారు.జై భారత్ ముస్లిం రివల్యూ షనరికో కన్వీనర్ ఖద్దిసి రెహమాన్, జైభారత్ జస్ట్ ఓట్ రాష్ట్ర కార్యదర్శి మీసాల రాము, ఒంగోల్ జిల్లా కన్వీనర్ సాలార్, తిరుపతి జిల్లా చీఫ్ కన్వీనర్ విజయ్ కుమార్, సత్య శోధన సంస్థ నాయకులు భాస్కర్ రావు పాల్గొన్నారు.

## టీడీపీ రోడ్ షోకు విశేష స్పందన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట పంచాయితీ నందు రోడ్ షో నిర్వహించిన చీరాల తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య, రానున్న ఎన్నికలలో చీరాలలో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లరేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు, ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను చీరాల ఎమ్మెల్యేగా, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత, సురగని లక్ష్మి, గొడుగుల గంగరాజు, మువ్వల వెంకటరమణ, దుర్గాప్రసాద్, ఎంఆర్ఎఫ్ రమేష్, తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## విస్తృతంగా టీడీపీ బృందం ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని పంచాయతీల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యుడు తెలుగుదేశం అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కనిగిరి తెలుగుదేశం అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపు కొరకు వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో డమ్మీ ఈవీఎంలు ఓటర్స్ చూపిస్తూ ఓటు ఎలా చేయాల్సింది అవగాహన కల్పించారు. మండలంలోని విధుల చెరువు రాళ్లపల్లి వెలిగండ్ల కొట్టాలపల్లి మొగులూరు కంగనపాడు, మారవకుంట్ల, హుస్సేన్‌పురం, టీ.నాగులవరం, గుడిపాటిపల్లి తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటిని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలవేంద్రభూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండు విజయ భాస్కర్ రెడ్డి, మౌలాలి, మోటోటి వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి భారీ మెజారిటీ సాధించాలి: మాగుంట రాఘవరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో టీడీపీ అభ్యర్ధులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలకు భారీ మెజారిటీ వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు యువనేత మాగుంట రాఘవరెడ్డి నాయకులకు సూచించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించి మండలంలో గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదేవిధంగా మెజారిటీ గురించి సూపర్ సిక్స్ ఉమ్మడి మేనిఫెస్టో ఎన్నికల ప్రచారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్రప్రజలు వైసిపిప్రభుత్వ సైకోపాలనకు స్వస్తి పలికి చంద్రబాబునాయుడు నాయకత్వంలో స్వర్ణయుగపాలన కోసం ఎదురు చూస్తున్నారని నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అదేవిధంగా గ్రామాలలో ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకువెళ్లి ప్రతి ఓటరు సైకిల్ గుర్తుమీద ఓటువేసే విధంగా అవగాహన కల్పించాలని ఏజంట్ల నియామకం ఓటర్ల ప్రక్రియలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాగుంట రాఘవరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు బొబ్బూరి రమేష్, షేక్ అబ్దుల్లా, యం.సుబ్బారెడ్డి, బోయిన రాయుడు, యం.నవీన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దద్దాలను గెలిపించండి: ఆస్ట్రేలియా కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోరవారిపల్లెలో గడపగడపకు వైయస్సార్ కార్యక్రమం ఆస్ట్రేలియా కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఒక్క రు జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని అలాగే యువకుడు 24 గంటలు అందుబాటులో ఉండే వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో ఫ్యాను గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్ధించారు ఎంపీ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి సన్నిహితుడు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి: సూరిశెట్టి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజ భార్గవి పాల్గొని ఒక్కసారి అవకాశం ఇవ్వండి కనిగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకు వేయండి భవిష్యత్తును కాపాడుకోండి, జగనన్న సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని జగనన్న నవరత్నాలు పథకాలు తీసుకువచ్చి పేద ప్రజల మన్నులు పొందాడని ప్రతి ఒక్కరి ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలు కవాతు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో గురువారం పామూరు సిఐ శ్రీనివాసరావు వెలిగండ్ల ఎస్సై శివ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి వెలివెన్ను బస్టాండ్ సెంటర్లో సందర్భంగా ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు అన్నారు. ఇలాంటి రాజకీయ నాయకులకు భయపడకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని వారు సూచించారు. అలాగే పామూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఎంతో అద్భుతంగా ఉండాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మతతత్వ తత్వాలను అలానే మనుషులను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా పోస్టులు కట్టిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు విలువలు వేసేయ్ శివ మాట్లాడుతూ ఈ కవాతు భయపెట్టే విధంగా కాకుండా ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంగా ఎన్నికల కోడ్ సమయంలో పాటించాలని మా పోలీసువారికి సహకరించాలని వారు అన్నారు. వెలిగండ్ల మండల ప్రజలందరూ లేనివిధంగా కేంద్ర సాహిత బలగాల చేత కళావతి నిర్వహించి వాటి వివరాలు వివరించి ఉగాది కల్పించినందుకు పోలీసు వారు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అచ్చిరెడ్డి, శ్రీను, వెంకటేష్, బాషా, హెూంగార్డులు, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఆనం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆనం సత్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కారుమంచి గ్రామంలో గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ వైకాపా ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల విజయం కోసం నాయకులు కారుమంచి గ్రామంలోని గడపగడప తిరిగి ప్రజలకు పార్టీ అభ్యర్ధుల గుర్తులు, ఓటు వేసే విధానం గురించి ప్రజలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఆనం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని, మరలా సంక్షేమ పథకాలు పొందు కావాలంటే తిరిగి జగన్ అన్నలు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి వాలంటరీ వ్యవస్థ ద్వారా వారి వివరాలను సచివాల యంలో నమోదు చేసి జగనన్న అందించే సంక్షేమ పథకాల నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జంప్ చేయడం జరిగింది అని తెలిపారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల మాటలన్నీ మోసపోవద్దని ఫ్యాను గుర్తుపై ఓటేసి కొండేపి ఎమ్మెల్యేగా మంత్రి సురేష్ ను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని గ్రామ ప్రజలకు ఆనం సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ కన్వీనర్లు మన్నం శ్రీనివాసులు, బుల్లా శ్రీను, జిలాని, అబ్దుల్లా, బాలాజీ, గాలం శ్రీను, జయరావు, కరీముల్లా, బాజీ, పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీని గెలిపిస్తే అన్ని వర్గాలకు న్యాయం



పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు ఎన్నికలలో టిడిపిని గెలిపిస్తే అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుందని తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దారపనేని కొండబాబు మాట్లాడుతూ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు యువత అధ్యక్షులు తిరివీది చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, దారపనేని గిరి, దారపనేని రాజేంద్రప్రసాద్, గడ్డం శేషాద్రి, మక్కా నాగరాజు, తిరివీధి ముకుంద రావు, గడిపూటి తిరుపతయ్య, ఏసోబు, తాళ్లూరి శ్యామ్, తాతపూడి జాను, కమ్మ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ సురేష్ బాబు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో మండల సచివాలయ కన్వీనర్ పొ ల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కని గిరి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యా దవ్‌ని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సం దర్భంగా గ్రామ సర్పంచ్ సురేష్ బాబు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి కొనసా గాలంటే తిరిగి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అవ సరం ఎంతైనా ఉందన్నారు. వారు ఇంటి ంటికి తిరిగి ఈ వీడియో చూపించి అం దులో గుర్తులు చూపించి ఓటువేయాల్సిన పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో కమాలు బాలస్వామి మురళి, సుబ్బా రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## Format C-1

Declaration about criminal cases

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

Name and address of candidate: **DAMACHARLA JANARDHANA RAO,**

Name of political party : **TELUGUDESAM PARTY (TDP)**

*( Independent candidates should write "Independent" here)*

Name of Election : **ELECTION TO THE LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024.**

Name of Constituency : **108 - ONGOLE.**

I **DAMACHARLA JANARDHANA RAO**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)** Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. And dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not Applicable | FIR No 287/2023,Dated 11/09/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 353, r/w 149 IPC Obstruction of official duties of public servant |
| 2. | Not Applicable | FIR No 334/2023, Dated 17/10/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 188, 341, r/w 34 IPC Unlawful assembly |
| 3. | CC 47/2024 of II AJFCM Ongole | FIR No 38/2023, Dated 13/03/2023 Ongole II Town PS | Case was charged on 05-05-2023 and resubmitted on 16-10-2023. | 143, 224, 448, 353, r/w 149 IPC Criminal trespassing and obstruction of official duties of public servant |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 5. | Not Applicable | FIR No 863/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 6. | Not Applicable | FIR No 864/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 7. | Not Applicable | FIR No 887/2021, Dated 20/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269, 270, 188, r/w 149 IPC Abstraction to public and vehicular traffic |
| 8. | Not Applicable | FIR No 651/2023, Dated 12/09/2023 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for apprehension of the remaining accused. | 341, 353, r/w 149 IPC Unauthorised rally obstructing the traffic and obstruction of public servant to discharging the official duties. |
| 9. | Not Applicable | FIR No 10/2020, Dated 09/01/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering |
| 10. | Not Applicable | FIR No 807/2021, Dated 20/10/2021 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 11. | Not Applicable | FIR No 421/2010, Dated 11/12/2010 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 12. | Not Applicable | FIR No 435/2010, Dated 20/12/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 13. | Not Applicable | FIR No 324/2018, Dated 05/02/2018 Jagathgiri gutta Telangana | Case in under trail | Sections of 448, 427, 384, 290, 506 of IPC Alleged that cheques were obtained against free will. |
| 14. | Not Applicable | FIR No 127/2012, Dated 22/05/2012 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No.59/SDPO/ 2016, on 28-02-2017 | U/S 149, 143, 353, 188 IPC Unlawful Assembly |
| 15. | Not Applicable | FIR No 141/2012, Dated 06/06/2023 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No. 297/2016, on 31-05-2016 | U/S 123 (1) RPA – 1951 and 171-E, IPC Violation of RP Act-1951 |
| 16. | Not Applicable | FIR No 4/2010, Dated 04/01/2010 Ongole I Town PS | Case was action dropped on 04-01-2020 | U/S 151 CRPC Participated in protests |
| 17. | Not Applicable | FIR No 19/2022, Dated 28/03/2022 Marripudi PS | Disposed MC No. 39/2022 | U/S 151 CRPC Participated in protests |
| 18. | CC 472/2020 Ist AJCJ Court | Not Applicable | Petition filed and allowed. Sureties not produced for production of sureties at request posted to 19-04-2024 | Sec. 138 of NI Act. Dishonor of Cheque |
| 19. | Not Applicable | FIR No 96/2024, Dated 11/04/2024 Ongole I Town PS | Case is under investigation | 143, 147, 353, 427, 506, 188 r/w 149 IPC, 3 PDPPA Unlawful Assembly and obstructed the lawful duties of the CMO and hospital staff and also damaged the Govt. Properties. |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl.no. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 2. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 3. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the lection concerned in place of name of constituency

**SD/- (DAMACHARLA JANARDHANA RAO), 108-ONGOLE ASSEMBLY CONSTITUENCY**

# టిడిపిలో చేరిన తండా కుటుంబాలు

దర్శి, మేజర్‌న్యూస్: వైకాపాను జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని దర్శి నియోజకవర్గం కుటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు.



లలిత్ సాగర్ నివాసం వద్ద దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ సమక్షంలో ముండ్లమూరు మండలం, బృదవనం తండా చెందిన నాయకులు వైకాపా పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరిని దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ జానవత్ లక్ష్మి భాయ్, జానవత్ సేవనాయక్, సభవత్ జెముల నాయక్, జానవత్ చందీ భాయ్, చిన్న నాయక్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ జడ్.పి.టి.సి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ద్రోహి జగన్

**- ఫిలిప్ రాజు**



దర్శి, మేజర్‌న్యూస్: ఎస్‌సి, ఎస్‌టి కులాల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని, చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ విదేశీ విద్యా పదకం ఏర్పాటు చేసి ఎస్‌సి, ఎస్‌టి, బడుగు బలహీన వర్గాల, ముస్లిమ్ మైనార్టీల పేద విద్యార్థులను చదివించిన ఘనత చంద్రబాబు ది అని దళిత సంఘం నాయకులు గోపనబోయిన ఫిలిప్ రాజు అన్నారు. జగన్ దళితులకు చేసిన మేలు ఏమి లేదాని అన్నారు. దళిత సోదరులు పోరాటాలు చేసి సాధించుకున్న సబ్ ప్లాన్ ను జగన్ రెడ్డి రద్దు చేసాడని అన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ప్రవేశ పెడితే వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా పథకం అని పేరు మార్చటం తప్ప చేసింది ఏమి లేదు అని అన్నారు. జగన్ రెడ్డి అంబేద్కర్ కంటే గొప్పడో అని ఆయన అన్నారు. జగన్ పట్టిన ఫోటోలు పిచ్చితో వ్యవస్థలు అన్నిటిని నాశనం చేశారని ఫిలిప్ రాజు అన్నారు.

# వైసీపీ అంతమే మాలల పంతం

## - మాల మహానాడు నేతలు

అద్దంకి, మేజర్ న్యూస్: వైసిపి అంతమే మాలల పంతంగా పనిచేసి 13న జరగనున్న ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెబుతామని మాల మహానాడు నేతలు అన్నారు.పట్టణంలోని పోతురాజు గండిలో గల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి దోహదపడ్డ తెలుగు దేశం పార్టీకే మాలల మద్దతు ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశంలో మాలలకు ఎన్నడూ జరగని నష్టం జగన్ పాలనలో జరిగిందని, ప్రజా సమస్యలపై, ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన మాల నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అంతమే మాలల పంతంగా ఈ ఎన్నికల్లో పనిచేసి జగన్ కు బుద్ధి చెబుతామన్నారు.సంక్షేమ పథకాల అమల్లో రాజ్యాంగబద్ధంగా అధనంగా రావాల్సిన వాటా కూడా ఇవ్వకుండా జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశారని గతంలో ఓట్లేసి గెలిపించిన మాలలే జగన్ రెడ్డిని ఓటుతో సమాధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌలు, జంగా కృష్ణ, కారంపూడి మైనర్ బాబు,బొందలపాటి రాజేష్,పిడతల అంకారావు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులకు అండగా చంద్రబాబు

## - తెలుగు నాటక అకాడమీ మాజీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

అద్దంకి, మేజర్ న్యూస్: కళాకారులకు అండగా ఉండి అభివృద్ధికి దారి చూపిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కళా రత్న తెలుగు నాటక అకాడమీ మాజీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. పట్టణంలోని నందమూరి కళాపరిషత్ కార్యాలయం నందు ఆయన స్థానిక కళాకారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కళాకారుల కళ రంగాన్ని కాపాడుకోవాలంటే కళాకారులు తీసుకొనే నిర్ణయాలే వారి సమస్యలను పరిష్కరిస్తాయన్నారు. నాలుగు రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో కళాకారులకు దారి చూపే నారా చంద్రబాబునాయుడు గారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలో చంద్రన్న పాలనతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అందులో కళాకారులు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణను నందమూరి కళాపరిషత్ సభ్యులు శాలువా ఘనంగా సత్కరించి మెమోంటో అందించారు. ఈ కార్యక్రమంలో నందమూరి కళా పరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, విప్పర్ల ప్రసాద్, షేక్ మేరావళి, షేక్ బడే సాహెబ్, విప్పర్ల వెంకటేశ్వర్లు, కే గురు విష్ణు మొదలగు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

## - 11వ వార్డు ఎన్నికల ప్రచారంలో లోక్కు రమేష్

గిద్దలూరు, మేజర్న్యూస్: నగర పంచాయతీలో 11వ వార్డు 180వ బూత్ యందు టిడిపి నాయకులు లోక్కు రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుని వెళ్తున్నారు. ఈ సందర్భంగా లోక్కు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో ఆదరణ వచ్చిందని, ఇటీవల ఎన్నికల సందర్భంగా



ఉమ్మడి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపై ప్రజల్లో మంచి స్పందన ఉందని ఎక్కడికి వెళ్లినా వార్డులో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 13 జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి సంక్షేమానికి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మానం పీరయ్య, అబ్రహాం, విజయ్ కుమార్, ఎన్డీఏ కూటమి నాయకుడు బిజెపి నాయకుడు మట్టిమల్ల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సైకిల్



గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలోని బ్రిటన్ స్ట్రీట్ 11వ వార్డు 179వ బూత్ యందు టిడిపి నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుని వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఎలిశెట్టి వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో ఆదరణ వచ్చిందని, ఇటీవల ఎన్నికల సందర్భంగా ఉమ్మడి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పై ప్రజల్లో మంచి స్పందన ఉందని ఎక్కడికి వెళ్లినా వార్డులో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈనెల 13 జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి సంక్షేమానికి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ఎలిశెట్టి వెంకటప్ప, గిద్దలూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాగనబోయిన రమేష్ ముదిరాజ్, రాజేష్, కొప్పు కార్తీక్, సన్నీ, వేణు, శశాంక్, అయ్యప్ప, మహ్మద్, అశోక్, సుభాని తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# 18 కుటుంబాలు టిడిపిలో చేరిక



కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. కనిగిరి పట్టణంలోని పాతూరుకు చెందిన 13 కుటుంబాలు, వెలిగండ్ల మండలం పందువకు చెందిన 5 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో గురువారం టీడీపిలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపి పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని తెలిపారు. ఎన్డీఏ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్లో ఉన్న ట్రిపుల్ ఐటి, రైల్వే నిర్మాణం, నిమ్జ్, వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి,షేక్ ఫిరోజ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్థాపనే టిడిపి లక్ష్మం

చీరాల, మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర కళ నెరవేరాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎంఎం కొండయ్య అన్నారు. నియోజకవర్గంలోని వేటపాలెం మండలం పందిళ్ళపల్లి నుంచి చీరాల మండలం గడియార స్థంభం వరకు గురువారం ఎంఎం కొండయ్య నాయకులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఉమ్మడి కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. రాక్షస పాలన పోయి రామరాజ్యం తిరిగి రావాలంటే ప్రజలు తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సజ్జా హేమలత, సూరగాని లక్ష్మి, గొడుగుల గంగరాజు, మువ్వల వెంకట రమణారావు, దుర్గా ప్రసాద్, ఎంఆర్ఎఫ్ రమేష్ తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## గొట్టిపాటి సమక్షంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీధి టిడిపిలో చేరాయి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో పుట్ట వారి పాలెం ఆటో రోడ్డు నందు గొట్టిపాటి అతిథి గృహంలో ఏల్చూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి టిడిపి ప్రవేశపెట్టిన ప్రజా మేనిఫెస్టోకు ఆకర్షితులమై టిడిపిలో చేరినట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అఖికా ముబారక్ వేడుకల్లో కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మైనారిటీ ప్రముఖులు షేక్ రంతుల్లా కుమారుడు షేక్ నాయబ్ రసూల్ కుమారులు చిరంజీవులు మొహమ్మద్ నిహాల్, మహ్మద్ నౌహాన్ అఖికా వేడుకలలో గురువారం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కదిరి పార్థసారథి పలువురు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కదిరి పార్థసారథి, సర్పంచ్ ఖాదరబీబుజ్జి, కెవియన్ యల్ ప్లస్ కళాశాల అభివృద్ధికమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, కదిరి రమణయ్య, మాజీ సర్పంచ్ సయ్యద్ దౌలత్ బాషా, షేక్ రంతుల్లా, మునగల నారాయణరెడ్డి, మన్నేపల్లి మహేంద్ర, చంద్రశేఖరరెడ్డి, పి.తిరపతయ్య, వ్యవసాయ ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, షేక్ షమీర్, షేక్ రఫీ, షేక్ మస్తాన్, షేక్ ఖాజా, వ్యవసాయ కళాశాల సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# మా నాన్నను ఆశీర్వదించండి

## కందుల కుమార్తె కందుల నందిని

పొదిలి రూరల్ ,మేజర్ న్యూస్ : మా నాన్న కందుల నారాయణరెడ్డిని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిపించాలని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కుమార్తె కందుల నందిని కోరారు. గురువారం మండలంలోని కంబాలపాడు గ్రామం లో ఆమె ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా మా గుంట శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, ఆవులూరి కోటేశ్వరరావు, యువ నాయకుడు ఆవులూరి కోటప్పరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎం కొండయ్యను గెలిపిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యను గెలిపిద్దాం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. మండలంలోని వాడరేవు గ్రామంలో గురువారం చిన్న బరప ప్రాంతంలోని క్రీస్తు సువార్త సహవాస మందిరంలో ఫాస్టర్ ఐ పాల్ ఆధ్వర్యంలో



గుమ్మడి ఏసురత్నం పర్య వేక్షణలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ సుమారు 600 మంది సభ్యులు ఎంఎం కొండయ్యకు మద్దతుగా నిలుస్తున్నామని అన్నారని తెలిపారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని గుమ్మడి ఏసురత్నం హామి ఇచ్చారు. మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంఎం కొండయ్యను ఎమ్మెల్యేగా గెలిపించు కుందామని గుమ్మడి ఏసురత్నం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సారమ్మ, అబ్రహాం రాజు, మరియమ్మ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల ఉచిత దంత వైద్యశిబిరం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో బుధ, గురువారాల్లో గ్రామంలో ఉచిత దంత వైద్యశిబిరం, స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ మనోజ్ పలువురికి దంతవైద్య పరీక్షలు నిర్వహించి దంతాల శుభ్రత జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఇంచార్జి డాక్టర్ యస్.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం సైకిల్ గుర్తుమీద ఓటు వేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుయువత అధ్యక్షుడు, సర్పంచ్ బత్తుల రమణయ్య అన్నారు. ప్రజాసంక్షేమానికి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా ఉమ్మడి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గురువారం మండలంలోని రేగులచెలక గ్రామంలో ఓటర్లను కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోతో పేదప్రజలు ఆర్థిక సంక్షేమం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అంతేకాకుండా వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ



యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని టిడిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య, నాయకులు కుక్కా తిరపతయ్య, తులాబందుల ఈశ్వరయ్య, పాడె ేపెంచలయ్య, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుషో లో అడుగడుగునా ఎమ్మెల్యే స్వామికి ఘనస్వాగతం





కొండపి, మేజర్ న్యూస్ : మండలం లో గురువారం ఎన్డీఏ కూటమి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చేపట్టిన రోడ్డు షో విజయవంతం అయ్యింది. అడుగడుగునా ఎమ్మెల్యే కి మండలం లో ని తూర్పు గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు కె. ఉప్పలపాడు నుంచి కొండపి వరకు రోడ్డు షో జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో ని మహిళ లు పెద్ద సంఖ్య లో రోడ్డు పై కి వచ్చారు. ఎమ్మెల్యే పై పువ్వులు చల్లుతూ, హరతులు ఇచ్చి, గుమ్మడి కాయలు కొటి దిష్టి తీశారు. ఉప్పలపాడు లో మాజీ ఎమ్మెల్యే అచ్యుత్కుమార్ తో కలిసి పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వెన్నూరు లో మాజీ ఏఎంసీ చైర్మన్ రామయ్య తో కలిసి ప్రదర్శన లో పాల్గొన్నారు. కార్యక్రమం లో చోడవరం గ్రామాల్లో ప్రసం గించారు. రానున్న ఎన్నికలో వైసీపీ ఓటమి ఖాయం అన్నారు. అంతేకాక గడిచిన 5 ఏళ్ల అధికార పార్టీ పాలనలో చెప్పు కొ దగ్గ అభివృద్ధి ఎమి జరిగింది అని ప్రశ్నించ్చారు. 2014 - 19 మధ్య కాలం లో తెదేపా హయాంలో. నియోజకవర్గం లో సుమారు 400 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. రామతీర్థం మంచినీ టి ప్రాజెక్ట్, రింగ్ రోడ్డు డబల్ రోడ్డు గా విస్తరణ పనులు, ఇలా చెప్పుకుంటూ పొతే, గ్రామ గ్రామాన తెదేపా హయాంలో చేపట్టిన అభివృద్ధి



పనులు కనిపిస్తాయన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాఫియా అధికార పార్టీ హయాంలో హెచ్చు మిరిపోయాయని చెప్పారు. నిరుద్యోగం తాండవిస్తుందని , రాష్ట్రం లో అభివృద్ధి వైసీపీ పాలన లో శున్యం గా మారిందని విమర్శించారు. నియోజకవర్గం లో 5 ఏళ్ల పాలన లో జరిగిన అభివృద్ధి ఎమి లేదని ఏద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి కీర్తిశేషులు దామాచర్ల ఆంజనేయులు చేసిన సేవలను కొనియాడారు. ఆయన బాటలో నడుస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి ని ఈ నెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలో సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యితే రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతుందని చెప్పారు. అభివృద్ధి ప్రధాతను గెలిపించాలని అభ్యర్దించారు. కార్యక్రమం లో ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షులు బీ. యలమందనాయుడు, ఒంగోలు పార్లమెంట్ యువత కార్యదర్శి దేపూరి మస్తాన్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఖలేషా, నాయకులు రామూర్తినాయుడు, నర్సారెడ్డి, నారాయణస్వామి, వివిధ గ్రామాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

**వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ తెలుగుదేశం పార్టీలోకి**

మండలంలోని కే ఉప్పలపాడు గ్రామంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో వైసిపి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దావులూరి జోషి గౌతమ్ తోపాటు, పేరికా నవీన్, పెరిక విజయ్ వారికి చెందిన 10 కుటుంబాల వారు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి పార్టీ కండవాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తుందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ సభలు విజయవంతం అవుతున్నాయని స్వామి అన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్వామి సూచించారు.

## బాలమ్మ దశదిన కర్మలో కదిరి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని చెన్నపు నాయునిపల్లె గ్రామం లో మండలపరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు మాతృమూర్తి



మూడమంచు బాలమ్మ దశదిన ఖర్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలమ్మ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైసిపి మైనారిటీ సెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), వైసీపీ జిల్లా టియుసి అధ్యక్షుడు మేకలబాలు, నాయకులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, కుక్కల తిరపతయ్య, పులిమి ఆదినారాయణ, మన్నేపల్లి మహేంద్ర, ఇర్ల వీరాంజనేయులు, యం.శ్రీనివాసులు, కె.వెంకటేశ్వర్లు పలువురు పాల్గొన్నారు.

## 'మన చీరాల- మన కరణం' అంటూ సాగుతున్న వైసిపి ప్రచారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలోని కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ కంపెనీ నందు గురువారం ఎన్నికల ప్రచారంలో





భాగంగా సిబ్బందితో కరణం గీత, గోరంట్ల సుధారాణి, శాంతి ప్రియ(లల్లెమ్మ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ కంపెనీ సిబ్బందితో వారు మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫ్షన్ కబీర్, శర్మ, కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ యాజమాన్యం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతుగా నాయకుల విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి నాయకత్వంలో టీడీపీ అభ్యర్థులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని ఎన్డీఏ కూటమి నాయకులు గురువారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో విస్తృత



ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి ప్రజల ఆర్థికసంక్షేమం అభివృద్ధి చెందుతుందని టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా ఇటీవల ఎన్డీఏ ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమపథకాలపై ప్రజలకు వివరించి రాష్ట్రంలో రామరాజ్యం పారదర్శక పాలన కావాలంటే తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించి ప్రతిఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వివరించి కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అమడసానిబాలకేశవరెడ్డి బ్రదర్స్, షేక్ బడేనాయబ్ రసూల్, షేక్ రజ్జాబ్ బాషా, సయ్యద్ దౌలత్ బాషా, గూడంశెట్టి రవికుమార్, డి.మోహనరెడ్డి, నన్నసాని బ్రదర్స్, ఆరవ బ్రదర్స్, షేక్ నాయబ్ రసూల్ బ్రదర్స్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకి 32 గొర్రెల మృతి

### - 5మంది రైతులకు 3.50 లక్షలు నష్టం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో పొలంలో పిడుగు పడి 32 గొర్రెలు మృతి చెందిన ఘటన తర్లుపాడు మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం మేరకు మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి గ్రామానికి చెందిన చింతం బాల గురవయ్యావి 8 గొర్రెలు, చింతం గురవయ్యావి 6, ఎరదేశి తిరుపతయ్యావి 5, గోగుల





వెంకటసుబ్బయ్యావి 6, చింతం పుల్లయ్యావి 7 మొత్తం ఐదు మంది రైతులకు గాను 32 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. రోజు లాగానే బుధవారం కూడా మేతకు గొర్రెలను తీసుకువెళ్లామని, గొర్రె పిల్లలను ఓ చోట ఉంచగా, ఇంతలోనే ఉరుములు మెరుపులతో కూడిన వర్షం మొదలవడంతో పిడుగు పడిందని, ఆధాటికి గొర్రెలు మృతి చెందాయని రైతులు వాపోయారు. ఈ గొర్రెల విలువ సుమారు 3 లక్షల 50 వేలు ఉంటుందని వారు తెలిపారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

# పనిచేసే వారినే గెలిపించండి

## రావిగుంటపల్లిలో వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారినే గెలిపించుకోవాలని టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని రావిగుంట పల్లి గ్రామంలో గురువారం 20 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి ఉగ్ర నరసింహారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), మన్నపల్లి రమేష్, గుర్రంకొండ వెంకట్రావు, కొండారెడ్డి, బ్రహ్మారెడ్డి, కంచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







# మీ ఆస్తులు కాపాడుకోవాలన్నా .. మీకు భద్రత కావాలన్నా .. చంద్రబాబు సిఎం కావాలి

## తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు ఎన్నికల ప్రచారంలో గురువారం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు మీరందరికి ఇప్పటికే తెలిసే ఉంటుంది మన భూములపై మన ఆస్తులపై రక్షణ లేకుండా ఎవరైనా ఆక్రమించుకోవడానికి హక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మన ఆస్తులు కాజేసే కుట్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి తెచ్చిన చట్టం మన మెడకు ఉచ్చుగా మారుతుంది .. అందుకే మన ప్రియతమ నేత కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తానని మన దర్శి సభలో ప్రకటించిన విషయం మీ అందరికీ తెలుసు ..మన ఆస్తుల పాస్ పుస్తకాలపై మన తాత ఫోటో లేదు ..కానీ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టుకుని మన ఆస్తి పై ఆయన హక్కు పొందే కుట్ర పన్నాడని ప్రజలం దరూ తెలుసు కున్నారు... తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు ..ఇలా ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులు గురిచేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపేందు కు జూన్ 4వ తేదీ వరకు మాత్రమే టైము ఉంది ..విద్యుత్ ఛార్జీలు 200 నుండి వెయ్యి రూపా యల వరకు పెంచి ప్రజలను నడ్డి విరిచారు పెట్రోలు డీజిల్ ధరలు అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా ఉండడంతో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటాయి, ఇక ముఖ్య ంగా తాళ్లూరు మండలంలో మౌలిక సదుపా యాల కల్పనలో గతప్రభుత్వం విఫలమైంది ముఖ్యంగా ఈ ప్రాంతంలో రైతాంగం పాడి పరిశ్రమపై ఆధార పడి జీవిస్తుంటారు పాలకు ధర లేక నష్టాలు వారి వంతుగా మారి రైతు వేదన చెందుతున్నాడు ఈ వైసీపీ ప్రభుత్వం అమూల్ డైరీకి పాడి పరిశ్రమను ధారాధత్తం చేసి పాల ధర తగ్గించి రైతులకు అన్యాయం చేశారు అదేవిధంగా కూరగాయలు పండించిన రైతుకు సరైన ధరలు లేక నిల్వ ఉంచుకోవడా నికి కోల్డ్‌స్టోరేజ్ లేక ఇక్కడ కూరగాయల మార్కెట్ లేక ఆ విధంగా కూడా రైతులు నష్టపోతున్నారు ఇక మిర్చి కూడా ధరలు లేవు ఇలా రైతాంగం సాగునీరు సక్రమంగా లేక సాగు కూడా అంతంత మాత్రమే ఉంది నేను మీ ఆడబిడ్డగా మీ సోదరిగా మీ ఇంటి బిడ్డగా గొట్టి పాటి ఆడబిడ్డగా మీ అందరికీ మాటిస్తున్నాను రైతుల సమస్యలు తీరుస్తాను మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతాను రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి నా వంతు కృషి చేసి రవాణా సదుపాయం కల్పిస్తాను దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తాను మనఅధి నాయకుడు చంద్రబాబు కూడా దర్శి అభివృద్ధికి భరోసాని ఇచ్చారు గొట్టిపాటికి ఆడబిడ్డగా మాట తప్పమని మీ అందరికీ తెలుసు మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ ఇంటి పెట్టగా ఆదరించండి అభి మానించండి ఆశీర్వదించండి సైకిల్ గుర్తుపై ఓటేసి నన్ను, పెద్దలు గౌరవనీయులు మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గారిని గెలి పించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విన్నవిం చుకుంటున్నాను. తాళ్లూరు, మండల టిడిపి జనసేన, బిజెపి నాయ కులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపితోనే బిసీల అభివృద్ధి సాధ్యం

## కూటమి అభ్యర్థుల గెలుపుకు బిసీలంతా అండగా నిలుస్తాం

## మీడియాతో బిసీ సంఘాల నేతలు వెంకట్రావు, మిరియం శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీతోనే బిసీల అభివృద్ధి సాధ్యమని బిసీ సంఘ నేతలు అన్నారు. గురువారం నగరంలోని భాగ్యనగర్ 3వ లైన్ నందు రాచగర్ల వెంకట్రావు నివాసంలో బీసీ సంఘాల నాయ కుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు రాచగర్ల వెంకట్రావు అధ్య క్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అలాగే గతంలో మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేసిన అభివృద్ధి ప్రజల ందరికి తెలుసునని నేటి శాసన సభ్యుడు ఒంగోలుకు చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఈ ప్రకాశం జిల్లాలో బీసీలు అందరూ అభివృద్ధి చెందాలంటే అందరూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాలుగా దాడులకు, హత్యలకు గురవుతున్న బీసీల కోసం తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టాన్ని అమలులోకి తెస్తామని, బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టినందున మన ప్రకాశం జిల్లలోని బిసిలందరూ తెలుగుదేశాన్ని గెలిపించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 139 బిసి కులాల జేఏసీ చైర్మన్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి బీసీలను అణగదొక్కి బీసీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేసినందుకు నిరసనగా జగన్ ప్రభుత్వం పోయి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే వరకు వినూత్నంగా నల్లదుస్తులు ధరించి తన నిరసనను తెలియజేస్తూ ఈ జిల్లాలోని బీసీలందరు బీసీలను అభి వృద్ధి చేయగలిగే తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించి బీసీల సత్తా చాటాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ళ గోపికృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో యాదవుల మీద, బీసీల మీదా హత్యలు, దాడులు నిత్యకృత్యం అయ్యాయని కావున ఈ జిల్లాలోని యాద వులు, బీసీలందరూ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ నాయకులు తుమ్మపూడి దొర, యాదవ నాయకుడు చల్లా హరి, బీజేపీ నాయకుడు మధు, వంకే రాఘవరాజు, రాజక నాయకుడు వెంకటేశ్వర్లు, వడ్డెర నాయకులు చిన్నా, వెంకటేష్, వివిధ బీసీ కులసంఘ నాయకులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

(for Candidate to publish in Newspapers/TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Yeluri Sambasiva Rao**
Name of political party : **TELUGU DESAM**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **Andhra Pradesh Legislative Assembly General Elections May 2024**
*Name of Constituency: : **104-Parchur Assembly Constituency**

I **Yeluri Sambasiva Rao**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**A) Pending Criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Section 151 CRPC |
| 2. | Judicial Magistrate Court, Ongole | Charge Sheet not filed. | Investigation pending | Sections 341, 269, 270,290, 188 r/w 149 of I.P.C, Sec.32 of Police Act |
| 3. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.143,188, 341, rw 148 IPC |
| 4. | Judicial Magistrate Court, Mangalagiri | Charge Sheet not filed. | Investigation pending | Sections143, 341, 188, 269, 270 r/w 149 of I.P.C |
| 5. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Sec.123(1) RPA, 1951, Sec.171-E R/W 120b, IPC Sec.155(2) Cr.P.C. |
| 6. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.341, 353, 324, 427, 379, 506 r/w 34 I.P.C |

**B) Details about cases of conviction or criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 4. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 5. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 6. | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Yeluri Sambasiva Rao 104-Parchur Assembly Constituency**

## ఉమ్మడి కూటమి విజయంతోనే అభివృద్ధి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి ఉమ్మడి కూటమితోనే సాధ్యమైతుందని శంకరశెట్టి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వైకుంఠపురం 24వ వార్డు లో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మద్దులూరి మాల కొండయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



ఈ సందర్భంగా బీజేపీ నాయ కులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మువ్వల వెంకటరమణారావు, నాగేశ్వరరావు, మేడికొండ భరణీరావు, నాసిక శివాజి, బక్క మనోహర్‌రెడ్డి, అవ్వారు హనుప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రజా నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక వుుంతావారిసెంటర్‌లోని ఎన్‌వివిఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళఖ్యూణ మండపంలో గురువారం జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి కరణం వెంకటేష్‌బాబు



హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వారు కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అందజేసి, పూలమాల వేసి, దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీరక సురేంధ్ర, తులాబంధు సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, బొలిశెట్టి స్వామి నారాయణ, రామకృష్ణ, పచ్చిపులుసు వెంకట స్వామి, అమరా ఆంజనేయులు, షణ్ముఖ శ్రీనివాస్, ఆనంద్, రాజేష్, శ్రీనివాస్, పెంటేల వెంకటేశ్వరరావు, అక్షింతల శ్రీనివాసరావు, పెంట్యాల మల్లిఖార్జున, మనలూరి బద్రీనాథ్, చిన్ని లీలాధర్‌రావు, రాజా శ్రీరామ్, వేణుగోపాల్, కాకరపర్తి సుబ్బారావు తదితర ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అఖండ మెజార్టీతో ఆమంచిని గెలిపించాలి

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్ పిలుపునిచ్చారు. మాలమహాసభ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆమంచి కృష్ణ మోహన్‌ను హాజరుకాగా కొండమూరి ప్రకాష్‌ను ఆమంచికి గజమాల వేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండమూరి ప్రకాష్ మాట్లాడుతూ బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడిద్దామని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, ఓటును కాంగ్రెస్ పార్టీకి మాత్రమే వేయాలని



ఏ ఇతర పార్టీలకు వేసినా బడుగు, బలహీన వర్గాలు నష్టపోతాయని అన్నారు. నియోజక వర్గంలో సామాజికి న్యాయం ఆమంచితోనే సాధ్యమైతుందని, అభివృద్ధి అంటేనే ఆమంచి అని అన్నారు. ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ రోజు, రోజుకు ఫ్రజాధరణ పొందుతూ నిత్యం ప్రజలలో ఒక్కడిగా ఉంటూ సమస్యలను తీర్చడం ఒక్క ఆమంచికే సాధ్యమని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి, ఆమంచి కృష్ణమోహన్‌ను గెలిపించాలని కొండమూరి ప్రకాష్ కోరారు.

## ఉమ్మటి కూటమిలోకి పోలిశెట్టి శ్రీనివాసరావు

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకి మద్దతు తెలిపి పోటీ నుంచి విరమించుకుని స్వతంత్ర అభ్యర్థి పోలిశెట్టి శ్రీనివాసరావు ఉమ్మడి కూటమిలోకి చేరాడు. గాసు గ్లాసు గుర్తు కల్గిన ప్రగధ కోటయ్య మనమడు అయిన పోలిశెట్టి శ్రీనివాసరావు ఎంఎం కొండయ్యకు



మద్దతు తెలుపుతున్నానని ప్రకటించడం లో గురువారం ఎంఎం కొండయ్య పోలిశెట్టి శ్రీనివాసరావుకి టిడిపి కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మద్దులూరి మాలకొండయ్య విజయానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులున్నారు.

# వైకాపా గూటికి నల్లమడుగుల ఎస్టీ కుటుంబాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలం లోని నల్లమడుగుల గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ పుల్లయ్య సహా ఎస్టీ కుటుంబాలకు చెందిన పలువురు బుధవారం మోసపోయి టీడీపీలో చేరగా గురువారం తిరిగి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం నల్లమడుగుల ఎస్టీకాలనీలో సర్పంచ్ యస్.ఆర్.ఆంథోని, ఎంపిటిసి యం. ఆర్. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో



జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరుడు కదిరి పార్థసారథి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి పలువురు తిరిగి వైకాపాలో చేరిన కుటుంబాలకు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం మరలా అధికారం చేపట్టడం ఖాయమని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మోసపూరిత మాటలు ప్రజలు నమ్మడంలేదని గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనలో అవినీతిరహిత పారదర్శకపాలన అందించి మీకుమీకుటుంబానికి వైసీపీ ప్రభుత్వంతో మంచి జరిగితే ఫ్యాన్ గుర్తుమీద ఓటువెయ్యండి అనే దమ్మున్ననాయకుడు జగన్మోహనరెడ్డి అని ప్రజలు గమనించి వైసీపీ అభ్యర్థులు దద్దాల నారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టీడీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీకి చెందిన మహిళ మాట్లాడుతూ మాకు జగనన్న కొండంత అండగా నిలబడి తమ ఖాతాల్లో డబ్బులు వేశారని కొందరు టీడీపీ నాయకులు బుధవారం మేము కొంతమంది లేనిసమయంలో కొందరికి మాయమాటలు చెప్పి టీడీపీలో చేర్చుకున్నారని మేమంతా జగనన్న అభిమానులమని మాకు ఆర్థిక సంక్షేమం అందించిన వైసీపీకి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని మరొకసారి టిడిపి నాయకులు మావద్దకు రావద్దని టీడీపీ నాయకులను హెచ్చరిస్తున్నామని మాట్లాడటం విశేషం, అనంతరం నల్లమడుగుల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదరబీబుజ్జి, సిహెచ్.రాధాకృష్ణారెడ్డి, యస్.ఆర్.ఆంథోని, ఎంపిటిసిలు బి.తిరుపతిరెడ్డి, యం.ఆర్.నారాయణరెడ్డి, నాయకులు పి.మల్లికార్జునరెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, బాలయ్య, హుస్సేన్, ప్రతాప్ రెడ్డి, యం.సుబ్బారాయుడు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఒక్క అవకాశం ఇవ్వండి

పొదిలి, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసే నాయకులకు ఒక అవకాశం ఇవ్వాలని కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మీ, కోరారు. మూడవ వార్డులో



గురువారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారా యణరెడ్డి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సైకిల్ గుర్తు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముల్లా ఖుద్దస్, జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరు న్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుకోడిగుడ్లపాడులో సర్పంచ్ దారపనేని ప్రచారం

పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు ఎన్నికలలో కనిగిరి టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముగ్గు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీలోని పోతవరం గ్రామంలో టిడిపి నేతలు ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారపనేని కొండబాబు నేతృత్వంలో టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి దారపనేని కొండబాబు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధిలో



పరుగులు పెట్టాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అవసరం అన్నారు. జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు తిరువీధి చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, దారపనేని గిరి, దారపనేని రాజేంద్రప్రసాద్, గడిపూటి తిరుపతయ్య, గడిపూటి అంకయ్య, ధనియాల సురేష్, దారనేని కేశవరావు (కర్నూలు), మక్కా నాగరాజు, అద్దంకి పని కుమార్, చెనికెల ప్రభాకర్, తాళ్లూరి శ్యామ్, తాళ్ళూరి సురేష్, తాతపూడి జాను, దేవదానం, బండారు ప్రభుదాసు, కమ్మ మురళి, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో టిడిపికి ఎదురు దెబ్బ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పూర్తిగా డీలా పడ్డ టీడీపీ కుందూరు నాయకత్వానికి జై కొడుతున్న గిద్దలూరు ప్రజానీకం కుందూరు సమక్షంలో గిద్దలూరు మున్సిపాలిటీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీకి గుడ్ బై చెప్తూ వైసీపీలోకి చేరారు. గిద్దలూరు మున్సిపాలిటీ నల్లబండ బజార్ 17, 18 వార్డులకు చెందిన దాదాపు 50 కుటుంబాలు గిద్దలూరు నల్లబండ బజార్‌కు చెందిన కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో టీడీపీకి గుడ్ బై చెప్తూ వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు



కప్పి సాధారంగా ఆహ్వానించిన కుందూరు నాగార్జున రెడ్డి ఈనెల 13న జరగబోవు ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరిని పార్టీలో చేర్పించిన వైసిపి నాయకులు కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ గెలుపు కోసం మనందరం కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు దేమా శ్రీరాములు, బత్తుల శివ ప్రసాదు, మేకల భయ్యాన్న, కొత్తకోట పెద్దిరాజు, రాజయ్య, శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు

## పొదిలి మండలంలో పోలీసుల కవాతు

పొదిలి, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో మనోధైర్యాన్ని కలిగించడంతోపాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తూ మండలంలో పోలీసులు కవాతు నిర్వహించారు




గురువారం మండలంలోని జువ్వలేరు, కుంచేపల్లి, మల్ల వరం, వేలూరు, ఉప్పల పాడు గ్రామాలతోపాటు పొదిలి పట్టణంలో పోలీసులతోపాటు ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున రావు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్యలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు ఎన్నికల ప్రశాంతతకు ఎటువంటి భంగం కలిగినా, అందుకు బాధ్యులైన అసాంఘిక శక్తులపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపి కఠినంగా అణచివేస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.